


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 22 నవంబర్ 2025

పేజీలు 16




## ఆధ్యాత్మిక స్ఫూర్తితో
# లోతైన ఆత్మ చింతన కలిగిస్తుంది..

- పుట్టపర్తి కర్మభూమిగా ఎల్లవేళలా విలసిల్లుతుంది
- ప్రపంచ శాంతికి మార్గం వ్యక్తిని లయపరచడం
- సభ్యులు సరీతా అయ్యర్,డా.మోహన్

02 పేజీలో

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి/ పుట్టపర్తి మేజర్ న్యూస్

పరిమిత వ్యక్తిత్వాన్ని దాటి అనంత దైవిక సాన్నిద్యాన్ని అనుభవించే పదంలోనే వ్యక్తిని లయపరచడం- ప్రపంచ శాంతి కోసం ఓ మార్గమని పలువురు వక్తలు పేర్కొన్నారు.భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు 11వ శ్రీ సత్య సాయి ప్రపంచ సదస్సు శుక్రవారం ఉదయం ప్రశాంతి నిలయంలో నిర్వహించారు. ఈ సదస్సును ఆధ్యాత్మిక స్ఫూర్తితో సత్యసాయి ట్రస్ట్ నిర్వహించింది. వ్యక్తిని లయపరచడం ప్రపంచ శాంతి కోసం ఓ మార్గమని వారు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రపంచ సదస్సుకు 45 దేశాల నుండి 2500 మంది పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. వైదిక మంత్రాల గంభీర గోసుదు ప్రారంభమైన ఈ సదస్సు సాయి కుల్వంత్ మందిరం ఎంతో పవిత్రతలతో నిండిపోయింది. పరిమిత వ్యక్తిత్వాన్ని దాటి అనంత దైవిక సాన్నిధ్యాన్ని అనుభవించే పథంలో లోతైన ఆత్మచింతనను కలిగించింది.



## తాగునీటి ట్యాంకా లేక ధోబి ఘాటా?

**దొడగట్టలో తాగునీటిలో నీరు కలుషితమై వ్యాధులు బారిన పడుతున్న అధికారులు పట్టించుకోరా ??**

**పలుమార్లు అధికారులకు విన్నవించిన సమస్యను పట్టించుకోలేదని ఆరోపణలు**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని దొడగట్ట గ్రామంలో తాగునీటి దాహార్తి కోసం ప్రభుత్వం గతంలో ట్యాంకును నిర్మించింది.. ఈ నేపథ్యంలో తాగునీటిని పట్టుకోడానికి ప్రజలు వెళ్తుంటారు.. అయితే అక్కడ ఉండే ప్రజలు తాగునీటి ట్యాంకును ఏకంగా ధోబి ఘాటుగా మార్చేశారు.. తాగునీటిలో కలుషితమై మలేరియా, టైఫాయిడ్, వివిధ రకాలైన జ్వరాలతో అక్కడి గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.. ఇంత జరుగుతున్న ఆ గ్రామంలో అధికారులు కన్నెత్తి చూడకపోవడం నిమ్మకు నీరెత్తినట్లు వివరించడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. తాగునీటి ట్యాంక్ చుట్టూ పాచి పట్టిన దుర్వాసన ఒకవైపు, అదనంగా బట్టలు ఉతకడం వల్ల తాగు నీటి కలుషితమై రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పలుమార్లు గ్రామస్తులు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి... కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర పేరుతో గ్రామాలను శుభ్రం చేసే కార్యక్రమం జరుగుతున్న

మిగతా 03 ▸▸




# వసూళ్ల పర్వం..

కిందిస్థాయి ఉద్యోగుల దుప్పటి పంచాయతీ చేసిన ఉన్నతాధికారిని

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో రోగులతో డబ్బుల కోసం ఘర్షణ

రచ్చకెక్కిన వ్యవహారం..

రోగులను రాబందుల్లా పీక్కు తింటున్న సిబ్బంది..

అప్పులు తెచ్చి వీళ్ళకు కప్పం కట్టే పరిస్థితి నెలకొందని రోగుల ఆవేదన

02

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉమ్మడి జిల్లాలకు ఏకైక దిక్కైన ఆసుపత్రి.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో వసూళ్ల పర్వంతో దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. దానిని అడ్డుకోవాల్సిన అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారిని దుప్పటి పంచాయతీ చేసి అత్యంత దౌర్భాగ్యంగా వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనంతపురం, మేజర్ న్యూస్




## అర్హులకు అన్యాయం...
# అనర్హులకు అందలం..

కళ్యాణ దుర్గం డివిజన్ లో డిప్యూటేషన్ల పర్వం...

డివిజన్ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు..

**అమ్యామ్యాలు ఇచ్చిన వారికే కోరినచోట కొలువు..**

**విద్యుత్ శాఖలో అపహాస్యమవుతున్న బదిలీల ప్రక్రియ...**

అనంతపురం టౌన్, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా విద్యుత్ శాఖలో కళ్యాణదుర్గం డివిజన్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అంటే ఈ డివిజన్లో అభివృద్ధి గురించి కాదండోయ్. అవినీతి అక్రమాల గురించి చెప్పుకుంటూ పోతే లెక్కకు మించి చెప్పాల్సి వస్తుంది. విద్యుత్ శాఖలో బదిలీల ప్రక్రియ సైతం అపహాస్యం చేస్తూ కొందరు డిప్యూటేషన్ లపై కోరుకున్న చోటే కొలువు నిర్వహించడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. అసలు విషయానికొస్తే..

04

## విద్యా బోధనతోపాటు పరిశోధనలపై
# దృష్టి సారించాలి..

ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు

04




# శ్రీధరగట్ట పంచాయతీలో పారిశుద్ధ్య పనులు




బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండల పరిధిలోని శ్రీధర్గట్ట గ్రామంలో మూడవ రోజు మండల స్థాయి గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్ లకు శిక్షణ తరగతులు నిర్వహణలో భాగంగా శుక్రవారం గ్రామస్తులకు తెలిసే విధంగా ర్యాలీ నిర్వహించారు. మన గ్రామాన్ని శుభ్రం చేయుటకు మండలంలో ఉన్న 76మంది గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గాడ్స్ మన గ్రామానికి విచ్చేసి ఉన్నారని తెలియజేసి నిన్నటి రోజు ముందస్తుగా గుర్తించిన శానిటేషన్ చేయవలసిన ప్రదేశాలలో మొత్తంగా నాలుగు టీములుగా ఏర్పడి గ్రామమంతా పరిశుభ్రం పాటించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించి వారు రోజువారి చెత్త సేకరణ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలతో మర్యాదగా గౌరవంగా మాట్లాడిస్తూ ప్రతి రోజు తడి చెత్త పొడి చెత్త వేరుగా చేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని ప్రతిరోజు విజ్ఞప్తి చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ ఎంపీడీవో విజయభాస్కర్, సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ బలరామిరెడ్డి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, మండలంలోని కార్యదర్శులు, పాల్గొనడం జరిగింది.

# ఇంటి నిర్మాణం మంజూరుకు పేర్లు నమోదు చేసుకోండి

**కొనసాగుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఏపీ ఆవాస్ గ్రామీణ సర్వే**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ పేద కుటుంబాలకు పక్కా గృహ నిర్మాణం మంజూరుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఏపీ గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, హౌసింగ్ ఏఈ అశ్వర్థ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో రవి ప్రసాద్ సంబంధిత వివరాలు వెల్లడించారు. ఇంటి నిర్మాణం మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 28 వరకు పకడ్బందీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి స్థలం ఉన్నా, లేకపోయినా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్థిక పరిస్థితి, వాస్తవ నివాస పరిస్థితులు, సామాజిక వర్గం వంటి అంశాల ఆధారంగా ఎంపిక జరుగుతుందని గుర్తు చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సర్వేలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు.

# ప్రజా దర్బార్‌లో వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: శుక్రవారం గుమ్మగట్ట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు కార్యకర్తలు నుండి వినతులు స్వీకరించిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అర్జీదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను ఓపికతో వింటూ స్వీకరించిన వినతులను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన జాతీయ మత్స్యకార దినోత్సవంలో పాల్గొని మత్స్యకారులతో కలసి వారిమధ్యనే కేక్ కట్ చేసి మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, ఎమ్మార్వో రజక్ వలి, ఎంపీడీవో వి.జయరాములు,గిరిమల్లప్ప, వీరపురం సర్పంచ్ నాగరాజు, విజయలక్ష్మి, కుమర్ రెడ్డి,సత్తి రెడ్డి శ్రీరాములు, సత్తి, సీనప్ప , వెంకటేశులు , ఉమా, రాజన్న , వన్నూరు స్వామి, అశోక్ , శర్మాస్ వలి, రామాంజనేయులు ,హనుమంతప్ప ,పులకుంట చెన్నప్ప, నాగరాజు, బాలు,సత్యనారాయణ,సదాశివ,బెస్త మూర్తి చిన్నకృష్ణ అంజి,సూరి కుమార్ స్వామి,శివరాజు, దేవరాజు,సీనప్ప, టైలర్ రాజు,పై దొడ్డి రాజు,బంజాబయ్య, ముత్తయ్య ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర,కెపి కుంట రాముడు, దుర్గేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు రెవెన్యూ సిబ్బంది పోలీసు సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# వసూళ్ల పర్వం...

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రసవం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణి కి శస్త్ర చికిత్సకు ముందు కొన్ని వ్యవహారాలను చేస్తుంటారు. ఇందుకు సంబంధించి ఓ ఎఫ్ ఎన్ఓ ఆ వ్యవహారాన్ని పూర్తి చేసింది. ఆ వ్యవహారం పూర్తి చేసిన సమయంలో ఆమెకు చేతిలో డబ్బులు అందించాలని ఇక్కడి నిబంధన ఉంది. దీనితోపాటు గైనిక్ విభాగంలో చేయి తడపనిదే పని జరగని దౌర్భాగ్యం నెలకొంది. వారికి వత్తాసు పలుకుతూ ఇక్కడి సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు అడ్మినిస్ట్రేటర్ చోద్యం చూస్తున్నారు. ఇందులో భాగంగా ప్రసవం కోసం ఆపరేషన్ థియేటర్ కు తీసుకెళ్లారు. ప్రసవం అనంతరం అక్కడ ఆమె భర్త అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డబ్బులు అందించాడు. దీంతో తాను మొదట చేసిన దానికి డబ్బులు ఇవ్వలేదని ఆమె వారిని నిలదీసింది. ఏదో ఆమెకి బాకీ ఉన్నట్లుగా వ్యవహరించింది. సదరు ప్రసవం అయిన రోగి భర్త ఆమెను ఫోటో తీశాడు. డబ్బులు అడిగిన విషయాన్ని పక్క పెట్టి ఫోటో తీసినందుకు అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది నానా రాద్ధాంతం చేశారు. జరిగిన విషయాన్ని పక్కన పెట్టి మొత్తం వ్యవహారాన్ని మార్చేశారు. ఇందులో అందరికీ భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. తాను అప్పు చేసి డబ్బులు తెచ్చుకుంటే వీరికి ధారా దత్తం చేయాల్సిన దౌర్భాగ్యం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో ఈ పంచాయతీ ఆర్ ఎం ఓ వద్దకు చేరుకుంది. అసలే ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా అవగాహన కలిగిన ఎలాంటి చర్యలు తీసుకో కుండా దుప్పటి పంచాయతీ చేసి పంపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితులకు ఉన్నతాధికారుల తీరే ప్రధాన నిదర్శనం అంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీసం రోగుల పట్ల కనిక రం చూపని గైనిక విభాగంలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల దౌర్భాగ్యానికి ఇక్కడి అధికారుల నిర్లక్ష్య నిర్లక్ష్య వ్యవహారానికి ఇలాంటి ఎన్నో వ్యవహారాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. అయినా కూడా వారిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. రోగులను రాబందులులా పీక్కుతింటున్నారు అంటూ విమర్శలువినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దౌర్భాగ్యాన్ని వదలండి అంటూ కోరుతున్నారు.

# హెచ్‌పీటీఎస్ యాప్‌లో వసతి గృహాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

**-విద్యార్థుల భద్రత, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రతలో నిర్లక్ష్యం వహించవద్దు**

**-జిల్లా బీసీ,సాంఘిక సంక్షేమ శాఖ వార్డెన్ల సమీక్ష సమావేశంలో డి.డి కుష్బు కొఠారి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం బీసీ,ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల, మైనారిటి సంక్షేమ వసతి గృహాల సమన్వయ నిర్వహణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన హెచ్‌టిపీఎస్ యాప్‌లో..వార్డెన్లు ఎప్పటికప్పుడు వసతి గృహాల ఫోటోలను, వివరాలను నమోదు చేయాలని నమోదు చేయాలని జిల్లా బీసీ,సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బుకొఠారి ఆదేశించారు. శుక్రవారం నగరంలోని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో బీసీ,సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లతో వేర్వేరుగా ఉదయం, మధ్యాహ్నం డిడి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి కుష్బు కొఠారి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన హెచ్‌టీపీఎస్ యాప్‌లో అప్లోడ్ చేస్తున్న ఫోటోలు, సమాచారం కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా పరిశీలించబడతాయని డి.డి తెలిపారు. వసతి గృహాలలో వార్డెన్లు బాధ్యతగా, సమర్థవంతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, వసతి గృహాల నిర్వహణ, పారిశుధ్యం, రికార్డు నిర్వహణలో వార్డెన్లు నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏబీసీడబ్ల్యూవోలు సుబాషిణి, రంగమ్మ, గంగాద్రి, మస్తాన్, సూపరింటిండెంట్ ఆంజినేయులు, ఏఎస్‌డబ్ల్యూవోలు రామ్మోహన్, శ్రీనివాసులు, రాము నాయక్, జిల్లా బీసీ, సాంఘిక సంక్షేమ వార్డెన్ల అసోసియేషన్ నాయకులు, వార్డెన్లు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక స్ఫూర్తితో లోతైన ఆత్మచింతన కలిగిస్తుంది

▸▸ మొదటి పేజీ తరువాయి

**దైవ మహిమ దైవ కరుణను నిజంగా గుర్తించినప్పుడే భక్తి పుడుతుంది.... సరితా అయ్యర్**

మిస్ సరీతా అయ్యర్ తన ఆధ్యాత్మిక సందేశంలో "భక్తి" యొక్క మర్మాన్ని అందంగా వివరించారు. దైవ మహిమను, దైవ కరుణను నిజంగా గుర్తించిన క్షణమే భక్తి పుడుతుందని భక్తి యొక్క మర్మాన్ని సాయి భక్తులకు సరీత అయ్యర్ వివరించారు. పూర్ణ సమర్పణ, నిర్మలమైన శరణాగతి ఉన్నచోట భగవంతుడు ఎలా వెంటనే ప్రత్యక్షమై రక్షిస్తాడో అద్భుతంగా వివరించారు. ఆమె సందేశం మొత్తం సభలో ఆత్మనివేదన, భక్తి భావాలను మరింత పెంచింది. ఈమె ప్రసంగం అత్యంతం సబికులను కట్టిపడేసింది. సత్య బాబా సూక్తులను భక్తాదులకు వివరిస్తూ భక్తి నీ ఎలా చాటుకుంటే నిర్మలమైన మనసును తేజోవంతులను చేస్తుందన్నారు. శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ యంగ్ అడల్ట్స్ ఆధ్వర్యంలో చేపట్టిన సంగీతార్పణ భక్తి మరింత హృదయం కదిలించేలా చేసింది.

**కర్మభూమిగా ఎప్పుడు విలసిల్లుతుంది... సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డా. మోహన్**

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి మాత్రమే భగవాన్ సత్య సయి యొక్క జన్మభూమి అని వారు ఇక్కడి నుంచే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పుట్టపర్తి కర్మభూమిగా కూడా ఎప్పటికీ విలసిల్లుతుందని సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ మోహన్ పేర్కొన్నారు. బాబా చూపిన మార్గాలను ఆడియో విజువల్ ద్వారా ప్రదర్శించి భక్తులకు సుదీర్ఘంగా వివరించారు. భగవాన్ సత్యసాయి బాబా సూచించిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ పునరంకితులు కావాలని అదే సత్య సాయి బాబాకు ఇవ్వగలిగిన పుట్టినరోజు బహుమతి గా ఆయన అభివర్ణించారు.

**సత్యసాయి సేవా మార్గంలో అందరము నడవాలి.... నిమిష్ పాండ్యా**

సత్య సాయి చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, ఎస్ఎస్ఎస్ ఎస్ ఓ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ మరియు ఎస్ ఎస్ ఎస్ జీ సీ వైస్ ప్రెసిడెంట్ నిమిష పాండ్యా పేర్కొన్నారు. పుట్టపర్తి లోని ప్రశాంతి నిలయానికి రావడం వల్ల సత్యసాయి సేవా సంస్థల ద్వారా సేవలో పాల్గొనడం వల్ల ఎందరినో తమ ఉన్నత స్థితికి తీర్చిదిద్దుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు: మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యులు అశోక్ చవాన్, రాజ్యసభ సభ్యులు డా. భగవత్ కరాడ్, పుట్టపర్తి శాసన సభ్యురాలు సింధూరా రెడ్డి, తెలంగాణమాజీ మంత్రి గీతారెడ్డి పాల్గొన్నారు. అంతకుమునుపు వీరందరినీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్ జె రత్నాకర్ సాదరంగా ఆహ్వానించారు.

# రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలో బొమ్మకపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే గంగాభిషేకం క్షీరాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించారు అనంతరం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించే మహా మంగళ హారతులు నిర్వహించారు అనంతరం భక్తాతలకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు .

# డిశంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

**రాయదుర్గం, మేజర్ న్యూస్** : జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు డిశంబర్ 13వ తేదీన రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాసమితి చేర్మెన్ ఎం. రమ్య శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆమె వెల్లడించారు. కావున లోక్ అదాలత్ లో రాజీపడదగిన ఏవేని క్రిమినల్, సివిల్ కేసులు, కోర్టులో పెండింగులో ఉన్నవి, పెండింగ్ లేని సమస్యల పరిష్కారానికి స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే రెవెన్యూ సంబంధిత సమస్యలు, ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి కూడా లబ్దిపొందని వారు, బ్యాంక్ , చిట్ ఫండ్స్, మున్సిపాల్టీ లో ఉన్న సమస్యలకు సంబంధించిన కేసులు పరిష్కరించడానికి స్వీకరించనున్నట్లు తెలిపారు. కావున బాధితులు కేసులు పరిష్కారం కోసం వకీలు ద్వారా గాని, సంబంధిత పోలీసుల ద్వారా గాని, లేక నేరుగా మండల న్యాయ సేవా సమితి చైర్మెన్ ను సంప్రదించడం ద్వారా గాని కేసులు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

## గుండ్లపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు
# వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం

**పాల్గొన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో శుక్రవారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ పురుషోత్తమ అధ్యక్షతన నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉరవకొండ నియోజవర్గ ఇన్చార్జ్ వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, జడ్పిటిసి మమత రెడ్డి, వైస్ ఎంపీపీ రైతమ్మ భర్త వెంకటరెడ్డి, కన్వీనర్ మచ్చుప్ప, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలో తీసుకొరాటం జరిగిందని, ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ భాగస్వామానికి అప్పగించాలని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఎలాంటి పరిస్థితుల్లోన ప్రైవేటు భాగస్వామానికి కాలేజీలు అప్పగించకూడదని



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ద్వారాకోటి సంతకాలను సేకరించి, వాటిని గవర్నర్ కు అందించి, ప్రజలు ప్రైవేటు భాగస్వామ్యాన్ని వ్యతిరేకులనీ తెలిపి, మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కాకుండా చేయడం ముఖ్య ఉద్దేశంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కష్టపడి కోటి సంతకాలు కార్యక్రమం విజయ వంతం చేయాలన్నారు. సర్పంచ్ లు రామిరెడ్డి, రమేష్, రుద్రానంద, మారుతి, గంగ్యానాయక్, బాబు నాయక్, నాయకులు కర్ణాకర్, శ్రీనివాసులు, బాల్ రెడ్డి, జగన్, కేశవరెడ్డి, ప్రసాద్ వెంకటేష్, నరసింహారెడ్డి, ధనంజయ్, అనిల్, నారాయణస్వామి, మారెన్న, భీమన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ట్యాంకా లేక ధోబి ఘాటా?

» మొదటి పేజీ తరువాయి

తరుణంలో ఇలాంటి గ్రామాలను అధికారులు గుర్తించడం లేదా?? లేక నిర్లక్ష్య ధోరణి అని? ప్రజలు విస్మరిస్తున్నారు... ట్యాంక్ చుట్టూ పాచి పట్టిన కనీసం పొంగింగ్ బ్లీచింగ్ కూడా చల్లడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాలను శుభ్రం చేయలేనటువంటి ఆలోచనతో కూటమి సర్కార్ ఆశయ సాధన ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పలువురు అధికారుల వలన ఇది సాధ్యపడదం లేదని ఈ గ్రామంలో ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధం అధికారులు స్పందించి తాగునీటి ట్యాంకును దోబి ఘాటు కాకుండా తాగునీటి ట్యాంకును శుభ్రపరచి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు
## చిన్న హొతూర్ విద్యార్థులు ఎంపిక



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు మండలంలోని చిన్న హొతూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ ఎం శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న హొతూర్ విద్యార్థులు ఖోఖోలో అండర్ 14, అండర్ 17 విభాగంలోని బాలురు బాలికలు మండల, డివిజన్, జిల్లాస్థాయిలో జరిగిన మూడింటిలో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. విజయనగరం, కాకినాడ, అనకాపల్లి, కర్నూలులో జరిగే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎస్ జి ఎఫ్ క్రీడల్లో భాగంగా అనకాపల్లిలో జరిగే అండర్ 14 ఖోఖో పోటీలకు అనిత, వీణ, మనీషా, తిరుమలేష్, గంగాధర్, మురారి, సుదీప్, సుమిత్ర, అదేవిధంగా కాకినాడలో జరిగే అండర్ 17పోటీల కు చరణ్, విజయనగరంలో జరిగే పోటీల్లో భార్గవి పాల్గొంటున్నట్లు వెల్లడించారు. కర్నూలులో జరిగే రగ్బీ పోటీలకు శ్రీ చరణ్, వైష్ణవి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పిడి ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంపై
## ముగిసిన శిక్షణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఈ ఓ ఆర్ డి గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొనగా ట్రైనర్ జయ సింహ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మూడు రోజులు నిర్వహించారు. చివరి రోజున క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ సాధించడం కోసం క్లాప్ మిత్రలకు మరియు షెడ్ మిత్రులకు చెత్త సేకరణ మరియు చెత్త నుండి సంపద తయారు చేయడం అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి కన్వీనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి చుట్టుపక్కల పరిసరాలలోనూ రోడ్లలోనూ చెత్త చెదారం నిలువ ఉండకుండా గ్రీన్ అంబాసిడర్లు ప్రతి గ్రామంలో శుభ్రంగా ఉంచుకోవాలని, వారు పొడి చెత్త తడి చెత్త వేరుగా చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలు పరిశుభ్రంగా మురికి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో పర్యటించిన కౌన్సిలర్ రేష్మ




తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని 27వ వార్డు ఆసుపత్రి పాలెంలో కౌన్సిలర్ రేష్మ పర్వీన్ శుక్రవారం పర్యటించారు.ప్రజా సమస్య పరిష్కారంలో భాగంగా వార్డులో పగిలిన డ్రైనేజీ రింగుల మరమ్మతులు చేయించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అలాగే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పట్టణాభివృద్ధి, ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

## కూడేరులో క్లీన్ అండ్ గ్రీన్



**ఎంపీడీవో కుల్లాయి స్వామి..**

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం యందు శుక్రవారం ఎంపీడీవో కుల్లాయి స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ క్లీన్ అండ్ గ్రీన్,పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ ములలో కూడేరు మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామ పంచాయతీల పారిశుద్ధ కార్మికుల ద్వారా పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో సమావేశం నిర్వహించి,వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న 6000 రూపాయలు ను జీతం పదివేల రూపాయలకు పెంచవలసిందిగా ప్రభుత్వానికి తెలియజేయాలని ఎంపీడీవోను కోరారు.మొత్తము సచివాల సిబ్బందికి వచ్చే జీతములు లాగా శానిటరీ సిబ్బంది కూడా సర్పంచ్ గ్రాంట్ నుండి కా కుండా సచివాలయం నుండి నేరుగా చెల్లించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకో వాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి. గ్రామపంచాయతీ కార్యదర్శులు క్లాప్ మిత్రులు, షెడ్ మిత్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బిటిపి డ్యాం నుండి
## బ్రహ్మసముద్రం చెరువుకు నీరు విడుదల



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం చెరువుకు బిటిపి డ్యాం నుండి నీరు విడుదల చేయడం జరిగింది. కాలువను రిపేరు చేయించి రిపేరుకు గాను ఒక గంటకు రూ. 5500ల చొప్పున ఎనిమిది రోజులు సొంత డబ్బుతో కాలువను రిపేర్ చేయించి బ్రహ్మసముద్రం చెరువుకి 55% నీరు వచ్చేలా చేసినందుకు బ్రహ్మసముద్రం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సురేంద్ర బాబుపై ప్రశంసలు కురిపించారు. ఈ చెరువులో నీరు చేరుకున్నందుకు పలు గ్రామాలు చెలిమేపల్లి, అజయ్ దొడ్డి, బుడిమేపల్లి, భైరసముద్రం, నాగిరెడ్డిపల్లి బోర్లు నీళ్లు వచ్చే అవకాశం ఉందని రైతులు బాగా పంటలు పండించుకుంటారన్నారు అందుకే శుక్రవారం వైరసముద్రం చెరువు కట్టమీద గంగా పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇట్లు టిడిపి నాయకులు లక్ష్మన్న, ఎమ్మార్పీఎస్ నాగరాజు, దూదేకుల సిద్దయ్య, వేపాకులో చిన్ను, ఓబయ్య, పూజారి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, పూజారి ఎర్రి స్వామి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరిన వైసీపీ నాయకుడు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని విరుపాపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు మారుతి ప్రసాద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో వారి స్వగృహము అనంతపురంలో టిడిపి పార్టీలో చేరారు, మారుతి ప్రసాద్ కి టిడిపి కండువా వేసి పార్టీలకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల సురేష్, వన్నూరు స్వామి, పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపేట పంచాయతీ కార్యదర్శికి
## డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము మండలంలోని రుద్రంపేట, కక్కలపల్లి గ్రామ పంచాయతీ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న యూ. హిదయతుల్లాకు డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతి పొందారు.రాష్ట్ర గ్రామ,వార్డు సచివాలయాల కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన యూ. హిదయతుల్లాకు.. పలువురు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, రుద్రంపేట, కక్కలపల్లి గ్రామ ప్రజలు, పారిశుధ్య కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కక్కలపల్లి కాలనీ పంచాయతీకి
## సిసి రోడ్లు, డ్రైనేజిలు మంజూరు చేయండి

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు టిడిపి నాయకుల వినతి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని వివిధ కాలనీలకు సీసీ రోడ్లు, డ్రైనేజిలు మంజూరు చేయాలని రాప్తాడు పరిటాల సునీతమ్మకు ఎంపీడీవో కార్యాల యంలో జరిగిన ప్రజా దర్బార్లో టిడిపి నాయకులు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి కక్కలపల్లి కాలనీ పంచా యతీలో నెలకొన్న సమస్యలను టిడిపి నాయకులు వివరించారు. పంచాయ తీలోని ఐజి నగర్లో కాలనీలకు సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక..వర్షాలు వచ్చిప్పు డు.. ప్రజలు ఇబ్బందులు పడుతారని, పంచాయతీలో అర్హులైన కొత్త పింఛన్ల ను పంపిణికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి మాజీ కన్వీనర్ చల్లా జయకృష్ణ, కక్కలపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు నల్లాని రంగనాయకులు,ఉపాధ్యక్షుడు ఈడిగ సూరి,ఈడిగ వెంకటేష్ గౌడ్,వెలుగొండ వెంకటేష్,గుంటూరు సురేష్ బాబు,సుధాకర్ నాయుడు, చలపతి, వెంకట రాముడు, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.


## పుట్టపర్తి పురపాలక సంఘము

**"ఇ" ప్రొక్యుర్మెంట్ టెండర్ నోటీసు**

నెం:37/2025/E1 తేదీ:21-11-2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
|---|---|---|
| సాధారణ నిధులు | 2 నెం. | 21.00లక్షలు |

ఆన్లైన్ లో షెడ్యూలు డౌన్లోడింగ్ ప్రారంభ తేది 22-11-2025 ఉ॥10.30గం॥లకు
ఆన్లైన్ లో షెడ్యూలు డౌన్లోడింగ్ చివరి తేది: 29-11-2025 సా॥5.00గ॥లకు
బిడ్ తెరిచే తేది : 29-11-2025 సా॥5.30గం॥లకు

తదుపరి వివరములకు: http://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా: కమీషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం: 9515133115

**Note:** *Any addendum/Corrigedum/Bid Clarification/Time Extension shall be issued on the website only. No seperate process Notification shall be issued.*

కమీషనర్,
పుట్టపర్తి మునిసిపాలిటీ

## 'సూర్య' కథనానికి స్పందించిన అధికారులు

- "మాల్యంలో రెండు గంటలకు అంగన్వాడి సెంటర్లకు బీగాలు" వార్తకు స్పందన
- మాల్యం అంగన్వాడి సెంటర్లు తనిఖీ
- మెమో ఇచ్చిన సూపర్వైజర్



కనేకల్లు, మేజర్ న్యూస్ : శుక్రవారం రోజున మేజర్ న్యూస్ లో మాల్యంలో రెండు గంటలకే అంగనవాడి సెంటర్ లకు బీగాలు అనే వార్త ప్రచురించబడింది. ఈ వార్తకు అంగనవాడి అధికారుల స్పందించి శుక్రవారం మాల్యం గ్రామమునందు 1, 2, 3 అంగనవాడి సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ మేజర్ న్యూస్ సూర్య లో వచ్చిన వార్తకు స్పందించి మాల్యం గ్రామంలోని రెండు గంటలకే తాళాలు వేసిన సెంటర్లను తనిఖీ చేశామన్నారు. ఇకమీదట సమయ వేళలు పాటించాలని పిల్లల వచ్చిన రిజిస్టరు స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నమోదు చేయాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. అలాగే ఇకమీదట ఏవైనా పొరపాటు జరిగిన సక్రమంగా వేళలకు సెంటర్లు ఓపెన్ చేయకపోయినా పై అధికారులకి వారిపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సక్రమంగా సెంటర్లో తీనందుకు మేము ఇచ్చినట్లు సూపర్వైజర్ ఈశ్వరమ్మ తెలిపారు.

## అర్హులకు అన్యాయం.. అనర్హులకు అందలం..


›› మొదటి పేజీ తరువాయి

కళ్యాణ్ దుర్గం డివిజన్ పరిధిలో బ్రహ్మసముద్రం, కనేకల్, బొమనహాళ్ మండలాలకు ఇద్దరు చొప్పున లైన్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించాలి. కానీ మండలానికి ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించాల్సిన లైన్ ఇన్స్పెటర్ లు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో..? సంవత్సరాలు తరబడి జరుగుతున్న పట్టించుకోని అధికారులు మరి కొందరు లైన్ ఇన్స్పెటర్ ఆర్ డి ఎస్ సంబంధించిన పర్కులకు మరి కొంత మంది లైన్ ఇన్స్పెటర్ లు కన్స్ట్రక్షన్ డిపార్ట్మెంట్ క్రింద డిప్టేషన్ గా పని చేస్తున్నారు. వీరు విధులు నిర్వహించాల్సిన మండలాలు కళ్యాణ్ దుర్గం రూరల్, విడపనకల్ మండలం, సెట్టూరు మండలం వీరు కూడా కన్ సెక్షన్ డిపార్ట్మెంట్ కు డిప్యూటేషన్ మీద వెళ్ళినారు. పై కనబరిచిన ఆరు మండలాలు ఒక్కొక్క లైన్ ఇన్స్పెటర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఓ అండ్ ఎం సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. రోజురోజుకి పెరుగుతున్న విద్యుత్ సర్వీసులు దానికి తగ్గట్టు అధికారుల ఒత్తిడి మరోకపక్క వినియోగదారుల ఫిర్యాదులు కాబట్టి ఆరు మండలాల గల లైన్ ఇన్స్పెక్టర్లు కూడా సంబంధించిన డిప్యూటేషన్ ఇచ్చి మాకు ఇక్కడ నుంచి విముక్తి కల్పించాల్సి ఉంది. లేదా వారికి అక్కడే లైన్ ఇన్స్పెటర్ గా ఇవ్వండి లేదా ఇంకా ఎన్ని సంవత్సరాలు వీరికి జీతం ఒక చోట పని ఒకచోట వీరు పని చేసే చోట ఒక సెక్షన్ కి శాంక్షన్ పోస్టు రెండు ఉండగా ముగ్గురు పనిచేస్తున్నారు. దీన్ని ఎలా సమర్థిస్తారు పై ఇచ్చిన సమాచారం మేరకు అధికారులు చొరవ తీసుకొని కష్టాలు తీర్చాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.ం

## 23వ అంగన్వాడి కేంద్రంలో

# అందని సేవలు..

### గర్భిణీలు.. బాలింతలకు ఇవ్వని పౌష్టికాహారం..



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం గర్భిణీలు బాలింతలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పౌష్టికాహారం గత రెండు నెలలుగా 23వ అంగన్వాడి సెంటర్ ద్వారా అందడం లేదు. దీంతో ఈ అంగన్వాడి పరిధిలోని పలువురు గర్భిణీలు బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయాన్ని అంగన్వాడి టీచర్ దృష్టికి తీసుకెళ్లగా.. స్టోర్ నెంబర్ 100 లో తంబు పడకపోవడంతో ఈ సమస్య వస్తుందని త్వరలోనే సమస్యను పరిష్కరించి గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తామని అంగన్వాడీ టీచర్ సరిత తెలిపారు.

## విద్యా బోధనతోపాటు పరిశోధనలపై

# దృష్టి సారించాలి..

### ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో పార్టనర్షిప్ ఫర్ ఆక్సిలేరాటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ప్రోగ్రాం కు సంబంధించి పోస్ట్ ఇన్స్టిట్యూట్ ఐఐటీ హైదరాబాద్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య చంద్ర శేఖర్ శర్మ, అనంతపురం జేఎన్టీయూకు విచ్చేసి రీసర్చ్ యాక్టివిటీస్, అకాడమిక్ కు సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలను మరియు ఐఐటీ హైదరాబాద్, జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ వారు సంయుక్తంగా అధ్యాపకులకు, పరిశోధన విద్యార్థులకు వివిధ స్కిల్ ఎన్హాన్మెంట్ కోర్సులకు సంబంధించి కార్యాచరణను పొంద పరిచి, పెయిర్ ప్రోగ్రాం కు సంబంధించి పీహెచ్డీ స్కాలర్స్ తో ఈ ప్రోగ్రాం గురించి విపులంగా చర్చించారు. ఆచార్య చంద్ర శేఖర్ శర్మ జేఎన్టీయూ అనంతపురం అధ్యాపకులతో ఇష్టా గోష్టి గా చర్చించి, ఈ అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులను కోరారు.

**ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ..** రెగ్యులర్ విద్యాభోధనతో పాటు పరిశోధనలపై దృష్టి సాధించి యూనివర్సిటీ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అధ్యాపకులు తమకున్న విజ్ఞానాన్ని నూతన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా పెంపొందించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు యూనివర్సిటీ తరపున మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఆచార్య చంద్ర శేఖర్ శర్మ తో మాట్లాడుతూ.. ఈ అవకాశాలకు మరిన్ని విభాగాలకు అనుమతించాలని కోరారు. ఇందుకు ఆచార్య చంద్ర శేఖర్ శర్మ గారు సానుకూలంగా స్పందిస్తూ పెయిర్ ప్రోగ్రాం కు సంబంధించిన అన్ని విభాగాలకు జేఎన్టీయూఏ అనంతపురం వారి ప్రతిపాదనను అనుమతిస్తామని తెలిపారు. అధ్యాపకులు ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని అందరు అధ్యాపకులు ఉపయోగించుకోవాలని తెలిపారు. డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. మన యూనివర్సిటీ తరపున ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ గా నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ లో జరగబోయే అకాడమిక్, రీసర్చ్ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల లో కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆచార్య కళ్యాణ్ కుమార్ అధ్యక్షతన ఇంటరక్షన్ విత్ ది ఫాకల్టీ అనే ప్రోగ్రాం కు ఆచార్య చంద్ర శేఖర్ "కీ" నోట్ స్పీకర్ గా విచ్చేసి వివిధ పరిశోధనల మీద అధ్యాపకులకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమములో ఓ.ఎస్.డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, హెచ్.ఓ.డి లు, కోఆర్డినేటర్లు, పిఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఎరువులు

# విక్రయిస్తే కఠిన చర్యలు

### ఫర్టిలైజర్ దుకాణాలపై అంతర్గత తనిఖీ బృందాల దాడులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనుమతులు లేని ఎరువుల విక్రయాలు జరిపినా, డిమాండ్ లేని ఎరువులు రైతులకు అంటగట్టినా కఠిన చర్యలు తప్పవని అంతర్గత తనిఖీ బృందం ఏడిఏ యల్లప్ప ఫర్టిలైజర్ యజమానులను హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలపై అంతర్గత తనిఖీ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయాలు జరుగుతున్న సాయి ఆగ్రో ఏజెన్సీస్ లో రూ.5,93,900ల ఎరువులను, శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఏజెన్సీస్ లో రూ.2,80,300ల ఎరువులను, శ్రీ మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ లో రూ.1,12,810ల ఎరువులను, మొత్తంగా రూ రూ.9,87,010 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తనిఖీ బృందం ఏ డి ఏ యల్లప్ప తెలిపారు. ఏడిఏ మాట్లాడుతూ రబీ సీజన్లో రసాయన ఎరువుల అక్రమ నిల్వల నియంత్రణ, నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అంతర్గత తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా దుకాణాల్లో ఎరువుల నాణ్యత, నిల్వలు, రిజిస్టర్లు, బిల్లులు, ఇతర ప్రాంతాలకు ఎరువుల తరలించడం, ఎక్కువ ధరలకు అమ్ముకోవడం, అక్రమ నిల్వలు, రైతులకు కాకుండా ఇతర అవసరాలకు వాడకం, మిక్సింగ్ ప్లాంట్లకు తరలించడం, లైసెన్సులు, అక్రమంగా ఎరువులు తరలించడం, అనుమతులు లేకుండా ఎరువుల అమ్మకం తదితర వాటిపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఏవో రామకృష్ణుడు, విడపనకల్లు ఏవో హెచ్. పెన్నయ్య, ఏ ఈ ఓ లు వెంకటనా రాయణ, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకే ఎరువుల విక్రయాలు జరగాలి

### అంతర్గత తనిఖీ బృందం ఏడిఏ యల్లప్ప



**విడపనకల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని అంతర్గత తనిఖీ బృందం ఏ డి ఏ యల్లప్ప ఫర్టిలైజర్ యజమానులకు సూచించారు. శుక్రవారం తనిఖీల్లో భాగంగా విడపనకల్ వెంకటేశ్వర ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని ఏడీఏ యల్లప్ప తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ఎరువుల గోదామును నంబర్ లైసెన్స్ నందు పొందపరచని కారణంగా దుకాణానికి సంబంధించిన కాంప్లెక్స్, ఆర్గానిక్, పటాస్ తదితర 32.9 టన్నుల రూ.9.78 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ ఆదేశాల మేరకు రసాయన ఎరువుల అక్రమ నిల్వల నియంత్రణ, నాణ్యత పరిశీలించేందుకు జిల్లా వ్యాప్తంగా అంతర్గత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీలు వారం రోజులు పాటు నిర్వహించి, అనుమతులు లేని ఎరువులను రైతులకు అంటగట్టినా, ఎక్కువ ధరలకు అమ్మినా, ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలించినా, రైతులకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినా, అక్రమ లైసెన్సులు కలిగి ఉన్న అలాంటి ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ యల్లప్ప హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు ఏవో హెచ్. పెన్నయ్య, ఉరవకొండ ఏవో రామకృష్ణుడు, ఏఈఓ కైలాస్, డీలర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన తెదేపా నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గానికి చెందిన తెదేపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు రేగాటి నాగరాజు, ఆమిద్యాల మారెన్న, విడపనకల్ పార్టీ మండల కన్వీనర్ మారయ్య, ఉరవకొండ మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు, జి బి సి తాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు బొమ్మయ్య గారి మారయ్య, డోనేకల్ శీనా, చాబాల మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రి స్వామి నాయుడు శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసిన తెదేపా నాయకులు మంత్రితో నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. నాయకులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని మంత్రి కేశవ్ వారికి సూచించారు.

## తాడిపత్రి టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ లుగా ముగ్గురు ఎంపిక



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ లుగా తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు ఎంపికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని 8వ క్లస్టర్ గా పరిమి సోమశేఖర్ నాయుడు, 9వ క్లస్టర్ గా జూటూరు హాజీవలి, 10వ క్లస్టర్ గా విజయ్ కుమార్ ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం నుంచి మమ్ములను తెలుగుదేశం పార్టీ తాడపత్రి టౌన్ క్లస్టర్లుగా నియమించిన తాడపత్రి ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# సత్యసాయి సన్నిధిలో ప్రముఖులు

## బాబా ఆశీస్సులు తనకు ఎంతగానో దోహదపడ్డాయి

- మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడన వీస్
- నిస్వార్థ సేవకు ప్రతిరూపం సత్యసాయి
- ఒడిస్సా గవర్నర్ హరిబాబు

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: భగవాన్ సత్యసాయిబాబా ఆశీస్సులు ఆయన సేవా నిరతి తనకు ఎంతగానో దోహదపడ్డాయని మహా రాష్ట్ర ముఖ్యమంత్రి పడనవిస్ పేర్కొనగా నిస్వార్థ సేవకు ప్రతిరూపం సత్య సాయి బాబా అని ఒడిస్సా గవర్నర్ ఈదర హరిబాబు పేర్కొన్నారు. శుక్రవా రం మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడనవీస్, ఒడిస్సా గవర్నర్ హరిబాబులు ఇక హెలికాప్టర్లో ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి చేరుకొని బాబా శతజయంతో త్సవాలలో పాల్గొన్నారు. ముందుగా ప్రశాంతి నిలయంలోని సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. వీరికి సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరితో పటు అశోక్ చవాన్ కూడా పాల్గొని తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పడనవీస్ మాట్లాడుతూ తానూ పలు ఏళ్లుగా తన పదవికి సంబంధం లేకుండా, కేవలం భక్తుడిగా మాత్రమే పుట్టపర్తిని సందర్శిస్తూ వచ్చానని పేర్కొన్నారు. ఒకసారి అకస్మాత్తుగా వచ్చిన సందర్శన తనలో మరింత వినమ్రతను, భక్తిని పెంచిందని భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. తాను 55 సంవత్సరాలుగా పుట్టపర్తి వస్తున్నానని, భగవాన్ బాబా వారి ఆశీస్సులు తనకు ఎంతగానో దోహదపడ్డాయని, కాపాడాయని అయన పేర్కొన్నారు. ఇప్పటికీ బాబా వారు రక్షిస్తూనే ఉన్నారని శ్రీ ఆషా చవాన్ పేర్కొన్నారు. ప్రశాంతినిలయంలో తొలి సారి ప్రసంగించిన ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవిస్ తన కుటుంబం అనేక దశాబ్దాలుగా స్వామివారి భక్తులు అని చెప్పి, పుట్టపర్తిలో ప్రతి చోటా స్వామి ప్రేమ, దివ్యసాన్నిధ్యం వెలిసిపోతుందని హృదయపూర్వకంగా పంచుకు న్నారు. స్వామివారు ప్రపంచానికి అందించిన శాశ్వత సందేశం "Love All, Serve All" తనతో పాటు తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఒడిశా గవర్నర్ మాట్లాడు తూ.. భగవాన్ సత్య సాయి బాబా మానవతా దీప్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూ పం అని వర్ణించారు. స్వామివారి త్రివిధ సేవా యజ్ఞాలుశుద్ధజల ప్రాజెక్టు లు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువల ఆధారిత విద్యా వ్యవస్థ, ఇవన్నీ ప్రపంచానికి ఆదర్శ నమూనాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శతజ యంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకలుగా ప్రకటించడాన్ని ఆయన అభినందిం చారు. స్వామి బోధించిన ఏకత్వం, ప్రేమ, సేవనే మనం ఆచరిం చడం ఆయనకు అత్యుత్తమ నైవేద్యమని పేర్కొన్నారు. బాబా అందించిన విలువలతో కూడిన విద్య వల్ల ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్య బోధన తీసుకొని ఉన్నత స్థితిలో స్థిరపడడం కళ్లారా చూస్తున్నామన్నారు. పుట్టపర్తికి వచ్చి ప్రశాంతి నిలయంలో విడదీసి చస్తే మనసు ప్రశాంతంగా ఉండడంతో పాటు ఆ బాబాని మన కళ్ళ ముందు ఉన్నట్లు అనిపిస్తుంది అన్నారు. వీరి వెంట ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్, చక్రవర్తి, మంత్రి సవితమ్మ, శాసన సభ్యురాలు సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర సీఎంకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలలో పాల్గొనేం దుకు శుక్రవారం ఉదయం పుట్టపర్తి విమా నాశ్రయానికి మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ చేరుకోగా.. విమానా శ్రయం నందు సీఎంకు పుష్ప గుచ్చంతో ఆత్మీయంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, 13వ నెహ్రూ యువ కేంద్ర జాతీయ వైస్ చైర్మన్, బిజెపి నాయకులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి లు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎయిర్ పోర్ట్ నుండి పుట్టపర్తి కి చేరుకొని ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాల్లో సత్యసాయి బాబా సమాధిని దర్శించుకున్నారు. ఆపై తిరిగి మహారాష్ట్ర సీఎం పయనమయ్యారు.

## విత్తన ఉలవలు పంపిణీ



తనకల్లు ,మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం తనకల్లు, గేమే నాయక్ తండా రైతు సేవా కేంద్రాల్లో విత్తన ఉలవలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రైతుల ప్రత్యామ్నాయ పంటల సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ పంపిణీ చేయడం జరుగుతోందన్నా రు. రైతులకు విత్తనాలు ప్రయోజనాలు, సరైన వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు పంపిణీతో పాటు పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏవో భారతి, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, గేమేనాయక్ తండా సర్పంచ్ కాంతమ్మ, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, పెద్ద కడపలవారిపల్లి సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్, కృష్ణా నాయక్, మైనార్టీ నాయకులు రెడ్డి ఖాన్, సుంకర గంగాధర, నారాయణస్వామి, బాలకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమ్మవారి పల్లిలో పునర్నిర్మింపబడిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రత్యేక పూజల్లో ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శుక్రవారం పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ శ్యామలమ్మ,మాజీ మండల కన్వీనర్ దాదెం వెంకటశివారెడ్డి దంపతులు ఎమ్మెల్యే కందికుంటకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజ లు, అర్చనలు అభిషేకాలలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి కృపలో ఆసీనుల య్యారు. దాదేంవెంకట శివారెడ్డి దంపతులు ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా సన్మానించి ఆలయ జ్ఞాపికను అందించారు. ఆలయాన్ని సందర్శించి స్వామివారి సేవకృపలో పాల్గొనడం ఆనందంగా ఉందని పాడి పశువులు రైతులు ఆనందంగా ఉండాలని, ప్రజలందరూ కలిసిమెలిసి సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమా న్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామస్తులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూ లంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి వెంటనే అధికారులను ఆదేశించడంతో ప్రజలు హర్షంవ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మండల బీసీ అధ్యక్షులు కదిరి సాని దేవేంద్ర గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా ప్రసాద్, లక్ష్మి పతి నాయుడులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీ హెల్పర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలి : సిడిపిఓ రాధిక



కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి, తలుపుల, నంబులపూలకుంట సెక్టర్ నందు విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి హెల్పర్ కి శుక్రవారం ప్రాజెక్ట్ కార్యాలయంలో నందు హెల్పర్లతో సిడిపిఓ రాధిక సమావేశం ఏర్పాటు చేశారు. సిడిపిఓ రాధిక మాట్లాడుతూ కేంద్రం పరిశుభ్రత, విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తూ సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని పేర్కొన్నారు. సమయ పాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రాలను రోజువారీ శుభ్రపరచాలన్నారు . పిల్లల ఇంటి వద్ద నుంచి అంగన్వాడీ కేంద్రానికి తీసుకొచ్చి తిరిగి వారి ఇంటి వద్దకు చేరిపించాల్సిన బాధ్యత పూర్తిగా అంగన్వాడి సిబ్బందిపై ఉంటుందని సూచిం చారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నిహారిక, దీప, జయశ్రీ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

### పార్టీ క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశమైన మంత్రి సవితమ్మ



సోమందేపల్లి, మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు, వాటి ప్రయోజనాలు విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సవితమ్మ పార్టీ క్లస్టర్ ఇంచార్జిలకు సూచించారు. శుక్రవారం పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు జరిగిన సమీక్షా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం ప్రతి నాయకుడి బాధ్యత, ప్రజలకు వాటి ప్రయోజనాలు సమగ్రంగా అందుతున్నాయా లేదో క్షుణ్ణంగా పరిశీలిం చాలన్నారు. అమలు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. అలాగే సోషల్ మీడియా వేదికగా వైసీపీ పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను నిరంతరం తిప్పికొట్టడం ముఖ్యమని తెలిపారు.

## అక్రమ లేఔట్ లు తొలగింపు : ఎంపీడీవో



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కదిరిమండ లం లో అక్రమంగా వేస్తున్నలేఔట్లను ఎంపీడీవో పోలప్ప దగ్గరుండి తొలగిస్తున్నా రు. శుక్రవారం కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరమాండ్లపల్లి పంచాయతీ సున్నపు గుట్టతండా వద్ద సర్వే నంబర్ 178 నందు ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన లేఅవుట్ ను జెసిబి యంత్రంతో రాళ్లను తొలగించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ అను మతి లేకుండా లేఔట్ వేయకూడదని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అక్రమ లే అవుట్లను తొలగిస్తామని, అందులో ప్లాట్లను కొనడంగాని, అమ్మడం కానీ చట్ట విరుద్ధమన్నారు. ఇందుకు యజమాని బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే అక్రమంగా వేసిన లేఔట్ నందు ఫ్లాట్ సైతం రిజిస్ట్రేషన్ కూడా చేయబడదని, సబ్ రిజిస్టార్ కూడా లేఖ రాయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, వీఆర్వో ఓబులేసు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి విద్యార్థిని వైష్ణవి ఎంపిక



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రతి నియోజక వర్గం నుండి మాక్ అసెంబ్లీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి వైష్ణవి పేరు లేకపోవడంతో శుక్రవారం ఆమె తల్లిదండ్రులు మండల విద్యాధికారి గోపాల్ నాయక్ పై అసహనం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాక్ అసెంబ్లీ పేరుతో పరీక్షల ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలో నాలుగు ఉన్నత పాఠశాల ఉన్నాయి. ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. మాక్ అసెంబ్లీకి వైష్ణవి అనే విద్యార్థిని ఎంపికైంది. ఆమె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. మాక్ అసెంబ్లీ కి సెలెక్ట్ అయిందని మండల విద్యాధికారి తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. మండల పరిధిలోని గూటిబైలు ఉన్నత పాఠశాలలో విద్యాధికారి, ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తుండ డంతో ఆ పాఠశాల నుండి ఎంపిక సెకండ్ ప్లేస్ లో ఉన్న లిఖిత్ రెడ్డి పేరును సిఫార్సు చేయడంతో తల్లిదండ్రులు శేషాద్రి నాయుడు, లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా గమనించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నువ్వే అసెంబ్లీకి వస్తావని ట్విట్టర్ వేదికగా హామీ ఇచ్చారు.

## మహారాష్ట్ర ముఖ్య మంత్రిని కలిసిన బిజెపి నాయకులు కే వి చలపతి



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పద్నవిస్ ను రాష్ట్ర బిజెపి శఫర్డ్ కన్వీనర్ కె వి చలపతి మర్యాద పూర్వకంగా కలిసి భగవద్గీత ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# గర్భిణులకు సామూహిక సీమంతం

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,**





**నార్పల మేజర్ న్యూస్** శ్రీ బండారు నారాయణ స్వామి చారిటబుల్ ట్రస్ట్ తరపున గర్భవతులుకు కానుకలు అందజేతశింగనమల నియోజకవర్గము నార్పల మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలోశ్రీ బండారు నారాయణ స్వామి చారిటబుల్ ట్రస్ట్ తరపున గర్భవతులకు కానుకలు ఐ.సి.డి.యస్. ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీ, బండారు కిన్నెరసాని,హాజరయ్యారు. శ్రీ బండారు నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ తరపున గర్భవతులకు పండ్లు, చీర, పసుపు కుంకుమ, మిఠాయిలు, తదితర కానుకలును పంపిణీ చేశారు.
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గర్భిణీలు వైద్యులు సూచించిన మేరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అలాగే రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండేందుకు డాక్టర్లు సూచించిన మెడికల్ మాత్రలు సక్రమంగా తీసుకోవలెను. మాతృ వందనం కింద ప్రభుత్వం తరపున తొలి కాన్పు కి రూ.5000లు అనంతరం రెండో కాన్పులో అమ్మాయి పుడితే రూ.6000లు ఇవ్వడం జరుగుతున్నది. ప్రతి గర్భవతి వైద్యులు సూచించిన ప్రసవ తేదీలలో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర వలెను. అలాగే అత్యవసర పరిస్థితుల్లో గర్భవతులు ఆస్పత్రికి వెళ్ళుటకు 108 సాయం తీసుకోవాలని తెలిపారు. ప్రసవ కాలంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండేందుకు డాక్టర్లు, సిబ్బంది అందజేస్తున్న సేవల పట్ల ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు తర్వాత తల్లి బిడ్డను ఇంటికి చేరేందుకు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం ద్వారా క్షేమంగా ఇంటికి క్షేమంగా చేర్చడం జరుగుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు తెలిపారు. మండల పరిధిలోని వెలుగు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉండాలి

**పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించండి**
**మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**
**పీఎం సూర్య ఘర్, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు, తృప్తి క్యాంటీన్ల పై సమీక్ష**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కనిపించాలని మెప్మా అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా పీఎం సూర్య ఘర్, స్ట్రీట్ ఫుడ్స్, తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటి వరకు ఎంత మంది పీఎం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.. ఎంత మంది యూనిట్స్ ఏర్పాటు చేసుకున్నారన్నది ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గృహ వినియోగదారునికి ఈ పథకంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా దీని పై అందిస్తున్న సబ్సిడీలు, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ ద్వారా గృహానికి అవసరమైన విద్యుత్ ను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వలన విద్యుత్ బిల్లులు పూర్తిగా తగ్గుతాయన్నారు. అదనపు వాట్ ల సామార్థ్యంతో ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. అనంతపురం నగరంలో ఈ క్యాంటీన్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారన్నది తెలుసుకున్నారు. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# ఎల్ సి డి సి సర్వే పై ఆకస్మిక తనిఖీ



నార్పల మేజర్ న్యూస్మండల కేంద్రంలోని బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొందల వాడ, దుగుమర్రి గ్రామాలలో ఆశా కార్యకర్తలు చేపట్టిన లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంప్ ( ఎల్ సి డి సి ) సర్వే పై శుక్రవారం సింగనమల నియోజకవర్గం ఎల్ సి డి సి పి ఓ మరియు మలేరియా అధికారి డి. ఓబులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి అవగాహన వారోత్సవాలు ఈనెల 15వ తారీకు నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతాయని, అందులో భాగంగా ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని ఆయన తెలిపారు. కుష్టు వ్యాధిని ధ్రువీకరించిన తర్వాత ఆరోగ్య కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం డి టి ( మల్టీ డ్రగ్ థెరపీ ) మందులు ఉచితంగా అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ సూపర్వైజర్లు నూర్ భాషా, శ్రీధర్ మూర్తి, హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, కిరణ్ కుమార్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వరలక్ష్మి, మహిళ ఆరోగ్య కార్యకర్త వెంకట శివమ్మ, ఆశా కార్యకర్తలు తులసమ్మ, లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం విద్యార్థులకు
# స్టడీ మెటీరియల్ పంపిణీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మైనారిటి సెంటర్ ఫర్ ఎడుకేషనల్ డెవలప్మెంట్ సిఈడిఎం ఎపి పంపిణి చేసిన 10వ తరగతి ఉర్దూ మీడియం స్టనిమెటిరియల్ ను పెనుకొంటే ఉపవిద్యాశాఖదికారి (డి వై ఈ ఓ ) శ్రీ జాన్ రెడ్డప్ప చేత విద్యార్థులను అందించారు. ఈ సందర్భంగా డి వై ఈఓ మాట్లాడు సంబంధిత స్టేడీ మెటీరియల్ బహుళ ప్రయోజన కరంగా ఉంటుంద దిన్ని ఉపయోగించుకని మంచి రెంకులతో పాస్ కావాలన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి అధ్యక్షత వహించారు. కార్యక్రమ నిర్వహకులు ఫైరోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు ప్రతిఖా భారతి, మసివుల్లా, మహబూబ్ బాషా, ఆరిఫ్ అలి, రుబీనా యాకూబ్, అల్లా బికష్, పిడి రవీంద్రనాయక్ పాల్గొన్నారు.




# గ్రామసభలు విజయవంతం చేయండి..

**ఎంపీడీవో సాయి మనోహర్. ఏపీఓ సుధాకర్**

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** పంచాయతీ రాజ్, అభివృద్ధి శాఖ వారి ఆదేశాల ప్రకారం ఈనెల 22వ తేదీ శనివారం ధర్మవరం మండలం నందు అన్ని గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభల షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో సాయి మనోహర్ ఏపిఓ. సుధాకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్త జాబ్ కార్డులు మంజూరుకు కొరకు దరఖాస్తుల స్వీకరణ, డిలీషన్ కొరకు, అడిషన్ కొరకు , అదేవిధంగా ఈ కేవైసీ, ఇంకా జరగని వాటి గురించి చర్చించడం. ఆయా గ్రామంలో గుర్తించిన పనుల గురించి చర్చించడం.ఆ గ్రామంలోని ఉపాధి హామీ శ్రామికులు పనులు చేయడానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి ద్వారా అన్ని సచివాలయ లకు సమాచారాన్ని అందించడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ముగిసిన కార్తీక మాసం పూజలు

**- శివనామ స్మరణలో భక్తాదులు**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: భక్తుల శివనామస్మరణతో శివునికి కార్తీకమాస పూజలు గురువారంతో ముగిసాయి. పట్టణంలోని చిన్నూరు రోడ్ నందు గోశాల నందు వేదపండితులు భక్తి ప్రపత్తుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.బారీ ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేపట్టారు. గోశాల శివనామ స్మరణతో మారుమ్రోగింది. శివుని విగ్రహం వద్ద భక్తాదులు దీపాలంకరణ చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అర్చకులు రాఘవేంద్ర స్వామి, గౌరీ, రాజశేఖర్ తదితరులు శివ నామస్మరణల మధ్య శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

**కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ సతీష్ కుమార్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక నేసే పేటలోని కరూర్ వైశ్యా బ్యాంక్ బ్రాంచ్ ధర్మవరం పట్టణంలో స్థాపించి 50 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఖాతాదారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా కరూర్ వైశ్యా బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో 109 సంవత్సరాలుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తోందని, ప్రత్యేకించి తిరుపతి రీజియన్ లోని ధర్మవరం కరూర్ వైశ్యా బ్యాంకు బ్రాంచ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిందని, ఇందుకు సహకరించిన ఖాతాదారులకు, ప్రజలకు, బ్యాంకు సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకంగా ధర్మవరం బ్రాంచ్ 375 కోట్ల టర్నోవర్ ను అధిగమించి 400 కోట్లకు దగ్గరలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కృష్ణ, రాఘవేంద్ర, శివ, అమర్నాథ్, షఫీ ఉల్లా, భార్గవి, విక్టోరియా రాణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎండిఎం ఏడి.



**లేపాక్షి మేజర్ న్యూస్** పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా మధ్యాహ్న భోజన అసిస్టెంట్ డైరెక్టర్ 2 వినయ్ మోహన్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్వో ఓరి యం టల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, ఎంపీపీ మెయిన్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి రుచి చూచారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉన్నదని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఎండిఎం ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఎండిఎం స్టాక్ రిజిస్టర్ లతోపాటు స్టాక్ లను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఎండిఎంలపై వేటు తప్పదు అన్నారు. ఏడి వెంట ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్పలు ఉన్నారు.

## ఘనంగా షహీద్ టిప్పు సుల్తాన్ జయంతోత్సవాలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని గుడ్డం ఆటో స్టాండ్ లో బ్రిటిష్ వారిని గడగడ లాడించి భారత మాతృభూమి కోసం అసువులు బాసిన మహావీరుడు షహీద్ టిప్పు సుల్తాన్ జయంతోత్సవాలను గుడ్డ%శీ% గాజీ బాయ్స్ టిప్పు సుల్తాన్ అభిమానులు గుడ్డ%శీ% టిప్పు బాయ్స్ ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్ విశిష్ట అతిథులుగా వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం బాషా, ఎస్డీజీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర కుమార్, ప్రభుత్వఖాజీ మౌలానా అబ్దుల్ మాలిక్, జామియా మసీదు ముతవల్లీ అస్లాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాతృభూమి కోసం చిట్టచివరి వరకు బ్రిటిష్ దుర్మార్గులకు అడ్డుగా నిలబడ్డ వీరుడు షహీద్ టిప్పు సుల్తాన్ అని 17 సంవత్సరాల వయసు నుండే పోరాట పటిమ ఉన్న వీరుడు షహీద్ టిప్పు సుల్తాన్ అని శృంగేరి శారదా మాత పీఠాన్ని మరాఠాలు ధ్వ%శీ%సం చేసి దోచుకొంటే టిప్పు సుల్తాన్ దుర్మార్గులను హతమార్చి హిందూ దేవాలయాలు రక్షించిన మత సామరస్య పాలకుడు షహీద్ టిప్పు సుల్తాన్ అని లక్షలాది ఎకరాల భూముల జమీందారు పట్టాలు రద్దు చేసి దళితులకు పేద రైతులకు భూములు పంచిన సామ్యవాద పాలకుడు టిప్పు సుల్తాన్ అని ఆయన



సేవలను కొనియాడారు. అనంతరం ఉమర్ ఫారూఖ్ ఖాన్ చేతుల మీద పురప్రముఖులు జామియా మసీదు ముతవల్లీ అస్లాం, బహుజన సమాజ్ శ్రీరాములు, కొల్లకుంట అంజి, ఎరుకుల హక్కుల సంఘం వెంకట రమణ, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మూర్తి, సీ పీ ఐ వినోద్, టిప్పు సుల్తాన్ అభిమానులు కుల మతాలకు అతీతంగా దేశ భక్తి జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత, దేశ అభివృద్ధి, మత సామరస్యం పరమత సహనం, సోదరభావం, వసుధైక కుటుంబం షహీద్ టిప్పు సుల్తాన్ ఆశయాలు వర్ధిల్లాలి అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అన్సార్ ఉమర్, సాఖీబ్, అల్లు, ఇమ్రాన్ కలీమ్ మిత్ర బృందం టిప్పు సుల్తాన్ అభిమానులు పాల్గొన్నారు.

## నూతన అక్రిడిటేషన్‌ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు దరఖాస్తుల ఆహ్వానం

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** 2026-27 సం. సంబందించి శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హత కలిగి వున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన అక్రిడిటేషన్ల కొరకు ఆన్ లైన్ వెబ్ సైట్ **https://mediarelations.ap.gov.in** ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ రెండు దశల్లో ఉంటుందనీ, మొదటి దశలో పాత్రికేయులు పైన తెలిపిన ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా తమ పేరు, డెసిగ్నేషన్, ఈమెయిల్ అడ్రస్, ఆధార్ నెంబరు, పాస్వర్డ్, ఫోన్ నెంబర్ నమోదు చేసి ఓటిపి ఎంటర్ చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.తదుపరి రెండవ దశలో పాత్రికేయులు ఫోన్ నెంబరు, పాస్వర్డ్ తో లాగిన్ అయ్యి తమ పూర్తి వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తదుపరి అప్లోడ్ చేసిన సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి మరియు జిరాక్స్ కాపీలను, దరఖాస్తు ప్రతిని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, పుట్టపర్తి కార్యాలయంలో సమర్పించాలని తెలియజేయడమైనది. జిల్లాలోని జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మీడియా మిత్రులకు తెలియజేయడమైనది. **ముఖ్య గమనిక :-** రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేసిన ఈమెయిల్ అడ్రస్, ఫోన్ నెంబరు, పాస్వర్డ్ తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని కోరారు.

## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి



**లేపాక్షి మేజర్ న్యూస్ :** గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకొని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉండాలని ఉద్దేశంతో లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ వారి తల్లి పేరు పైన ఏర్పాటుచేసిన రమామని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతివారం గర్భవతులకు నిర్వహించే వైద్య పరీక్షలు రోజున పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పిస్తూ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 45 మంది మహిళలలు చికిత్సలు చేయించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిరంజీవి, వైద్య సిబ్బంది రమా నందన్ మిత్రమండలి పాల్గొనడం జరిగింది.

## డ్రై డే ఫ్రైడే కార్యక్రమం




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సంజీవ నగర్, విజయనగర్ కాలనీ ప్రాంతాలలో కౌన్సిలర్ కోట సుశీలమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రజలకు ఇంటి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అపరిశుభ్రత వల్ల దోమలు అధికమై విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ కోట లక్ష్మిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నబి రసూల్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# పుట్టపర్తి టూర్ ఇదే

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధిమేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి శనివారం పర్యటన ఖరారైంది. పర్యటన వివరాలు ఇవి

- శనివారం ఉదయం 9:45 నిమిషాలకు పుట్టపర్తి ఎయిర్పోర్టుకు చేరుకుంటారు,
- 10.30నుంచి 10.40 మధ్య ఎయిర్పోర్టులో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు స్వాగతం పలుకుతారు
- 11 గంటల నుంచి 12 వరకు రాష్ట్రపతి తో కలిసి జయంతోత్సవాలలో పాల్గొంటారు.
- 12 :10 కి రాష్ట్రపతితో కలిసి ఎయిర్పోర్టు చేరుకుంటారు
- 12:20కి రాష్ట్రపతికి వీడ్కోలు పలుకుతారు
- 12:30 నుంచి 15 : 15 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు
- 15: 20 కి ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు
- 15: 40 కి ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు
- 15 :57 రాష్ట్రపతితో కలిసి ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు
- 16:00 నుండి 17:45 గంటల వరకు సత్య సాయి డీమ్డ్ యూనివర్సిటీ స్నాత కూర్చోవంలో పాల్గొంటారు.
- 17 - 45 గంటలకు తిరిగి ప్రశాంత నిలయం చేరుకుంటారు
- 23వ తేదీ ఉదయం 8:45 గంటలకు సత్య సాయి హిల్ వ్యూ స్టేడియం స్టేడియం కొంటారు.
- 9:00 నుండి 11:00 గంటల వరకు సత్య సాయి జయంతోత్సవాల్లో పాల్గొంటారు.
- 11:20కి పుట్టపర్తి ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు.
- 11:30 కి పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నుంచి తిరిగి వెళ్తారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి రెండు రోజుల కార్యక్రమం ముగుస్తుంది.

## విద్యార్థినులకు బహుమతులు అందజేత

- గ్రంథాలయ అధికారి సత్యంబాబు.



మడకశిర మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల వద్ద 58వ గ్రంథాలయ వారోత్సవ వేడుకలను ఘనంగా ముగించినట్లు గ్రంథాలయ శాఖ అధికారి సత్యంబాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు వ్యాసరచన, వకృత్తపు పోటీలు, అదేవిధంగా చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు ఆయన బహుమతులను అందజేశారు.

## నేడు అన్ని పంచాయతీల్లో గ్రామసభలు

ఎంపీడీవో రామారావు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని గల ప్రజలు, ప్రజాప్రతినిధులు సర్పంచ్, వైస్ సర్పంచు,వార్డ్ సభ్యులు ,ఎంపిటీసీ సభ్యులు, మండల అధ్యక్షులు, కో ఆప్షన్స్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, రేషన్ షాప్ డీలర్లు, అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారు లు, గ్రామస్థాయి అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న/అందరూ శ్రామికులు వేతన జీవులు/కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు,కు తెలియజేస్తున్నామని ఎంపీడీవో రామారావు తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నమోదైన జాబ్ కార్డు చాలా రోజులుగా పనులకు హాజరు కాని వారు, ఖచ్చితంగా వలస వెళ్లిన కుటుంబాలు శాశ్వతంగా తొలగించుటకు గ్రామసభ నిర్వహిస్తున్నామని ప్రజలందరూ తప్పక హాజరు కావాలని ఎంపీడీవో రామారావు, ఉపాధి హామీ సహాయ పథక సంచాలకులు శివన్న కోరారు.

## సత్య సాయి బాబా సమాధిని దర్శించుకున్న రాష్ట్ర భూపరిపాలన కమిషనర్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి శుక్రవారం సాయంత్రం పుట్టపర్తి ప్రశాంతి నిలయం లోని శాంతిభవన్ కు విచ్చేసిన రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ జి.జయలక్ష్మికి శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా శతజయంతి ఉత్సవాల నిర్వహణ తీరును, ఏర్పాట్లను, ఈనెల 22న పుట్టపర్తికి విచ్చేయనున్న భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖుల పర్యటనల గురించి రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ కు కలెక్టర్ సమాచారం అందించారు.అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ తగు సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో సంచలన తీర్పు!!

**గంజాయి ముఠాకు 10 ఏళ్ల జైలు ,చెరో లక్ష రూపాయల జరిమానా!!**

**ఐదుగురికి శిక్షలు,ఆరవ నిందితుడు విచారణ మధ్యలో మృతి!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కోర్టు కఠినమైన తీర్పును వెలువరించింది. గంజాయి స్మగ్లింగ్, విక్రయాలలో ప్రమేయం ఉన్న ఐదుగురు నిందితులకు అనంతపురం మొదటి జిల్లా సెషన్స్ కోర్టు 10 ఏళ్ల కారాగార శిక్షతో పాటు చెరో రూ.1 లక్ష జరిమానా విధించింది. ఈ తీర్పుతో జిల్లాలో ఎన్.డి.పి.ఎస్. కేసుల విచారణలో కొత్త మైలురాయి నెలకొన్నట్లు న్యాయవర్గాలు భావిస్తున్నాయి. నిందితుల వివరాలు ఈ కేసులో శిక్షలు పడిన వారు: ఎ1. జె. గంగాధర్ (36), రుద్రంపేట, అనంతపురం, ఎ2. జె. స్వాతి (34), రుద్రంపేట, అనంతపురం, ఎ3. మేకల ప్రసాద్ (40), తాటిచెర్ల, అనంతపురం రూరల్ ఎ4. షేక్ గౌసియా (44), పొట్టి శ్రీరాములు కాలనీ, అనంతపురం, ఎ5. షేక్ హాజీవలీ (28), తిమ్మాపురం, గుంతకల్లు మండలం, ఎ6. అడవాల చంద్రశేఖర్ (30), భైరవనగర్, అనంతపురం, విచారణలో ఉండగానే మృతి. ఎలా బయటపడింది ఈ గంజాయి ముఠా? 2020 లో అనంతపురం ఎస్.ఇ.బిమరియు IV టౌన్ పోలీసులకు అందిన ఖచ్చిత సమాచారం ఆధారంగా, అప్పటి IV టౌన్ సి.ఐ.శ్రీనివాసులు, ఎస్.ఇ.బి. సి.ఐ. మారుతీ రావు నేతృత్వంలో ప్రత్యేక దాడులు నిర్వహించారు. **దాడులలో స్వాధీనం అయిన గంజాయి:** ఎ1,ఎ2 ఇంటి నుంచి 30 కిలోలు ఎ3 వద్ద,10 కిలోలు,ఎ4 వద్ద, 10 కిలోలు ఎ5 వద్ద,2.5 కిలోలు,మొత్తం 52.5 కిలోల గంజాయి సీజ్ చేసి, ఎన్.డి.పి.ఎస్. చట్టం 8(సి), 20 సెక్షన్ల కింద Cr.No. 422/2020 గా కేసు నమోదు చేశారు.సమగ్ర దర్యాప్తు అనంతరం సి.ఐ ఆర్. ప్రతాప్ రెడ్డి చార్జ్‌షీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణ, ఐదు సాక్షుల ఆధారంగా శిక్షలుఅనంతపురం జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి సి. సత్యవాణి కేసును స్వీకరించి ఐదుగురు సాక్షులను విచారించారు. సేకరించిన ఆధారాలు, సీజ్ రికార్డులు, అధికారుల వాంగ్మూలాల ఆధారంగా నేరం నిర్ధారితమవడంతో కఠిన శిక్షలు విధించారు..ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణ వాదనలు కీలకంగా మారాయి.

## నియోజకవర్గ తెదేపా అనుబంధ కమిటీలో మండల నాయకులు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ 17 అనుబంధ కమిటీలు విడుదల చేసిన ప్రక్రియలో భాగంగా అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు హోదా దక్కడంతో శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. వివరాల్లోకెళితే అమరాపురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వ్యాపారవేత్త మారుతి ప్రసాద్ కు మడకశిర నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించబడ్డారు. అలానే మడకశిర నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షుడిగా హోటల్ సిద్దేశ్వర కు హోదా దక్కింది. అలానే మడకశిర నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడిగా లాయర్ హేమావతి కృష్ణమూర్తి, మడకశిర నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శిగా కోరేవు సుజాతమ్మకు అవకాశం ఇవ్వడంతో వారు ఆనందంతో హర్షంతో వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మాకు అందించిన బాధ్యతను పార్టీ అభివృద్ధికి తూచా తప్పకుండా పాటిస్తామని వారు తెలిపారు.

## వైద్యులు లేకుంటే
# ఓపీలు ఎందుకిచ్చారు?

**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగుల ఆందోళన**
**పట్టించుకోని అధికార యంత్రాంగం**
**కనీస బాధ్యతలను మరిచిపోయిన వైనం**
**దూరప్రాంతాల నుంచి వచ్చి ఇబ్బందులు పడాల అంటూ ప్రశ్నలు**




**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం రోగులు ఆందోళనకు దిగారు. ఏకంగా అక్కడి సిబ్బందిపై దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు. ఆసుపత్రికి రావాల్సిన వైద్యులు పుట్టపర్తి లో జరుగుతున్న సత్య సాయి బాబా జయంతి వేడుకలకు వెళ్లిపోవడంతో కనీస వైద్యులు లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. దీంతో ఒక్కసారిగా తీవ్ర ఆవేదనకు గురైన రోగులు అక్కడి వ్యవహారంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కనీసం వైద్యులు అందుబాటులో లేకపోవడంపై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కనీస బాధ్యత కూడా లేకుండా వేడుకలకు ఉత్సవాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. వైద్యులు అందుబాటులో లేకపోతే లేరని చెప్పాలి కానీ గంటల తరబడి వేచి ఉంటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కనీస బాధ్యతను సంబంధిత ఉన్నతాధికారులు వ్యవహరించకపోవడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైద్యంపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని దీని ద్వారా రోగులు అనేక అవస్థలు పడే పరిస్థితి నెలకొని ఉందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోందని ఇక్కడి వైద్య ఉన్నతాధికారులు కనీస సమాచారం కూడా అందించలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ఉన్నారని మండిపడ్డారు. కేవలం నామమాత్రంగా సూపర్ స్పెషాలిటీ అంటూ ప్రజలను మోసం చేయడం తప్ప వీరు చేసిందేమీ లేదంటూ వైద్యాధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఉత్సవాలకు వెళ్లే వారికి ఆసుపత్రులు దేనికంటూ ప్రశ్నించారు. దీంతో ఏకంగా అక్కడి సిబ్బందిపై దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు. దీంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోజురోజుకు పరిస్థితి దిగజారి పోతుందని మండిపడ్డారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## అభివృద్ధి పనులకు
# ఎమ్మెల్యే భూమిపూజ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని వివిధ వార్డుల్లో రూ.4.15 కోట్లు విలువచేసే నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. టీచర్స్ కాలనీలో రెండు చోట్ల రూ.7.20 లక్షల నిధులతో చేపట్టిన పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక గ్రాంట్ మరియు 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జిల్లా ఖనిజ అభివృద్ధి నిధులు మొత్తం కలిపి రూ.4.15 కోట్ల నిధులతో పట్టణాభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ అభివృద్ధి పనుల వల్ల పట్టణ ప్రజల్లో కూటమి ప్రభుత్వం పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి గా చంద్రబాబు వచ్చిన తరువాతే అభివృద్ధి పునః ప్రారంభం అయిందన్న విషయాన్ని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని ప్రాధాన్యత క్రమంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి మరిన్ని నిధుల మంజూరుకు విజ్ఞప్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ సురేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమంతరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి చిన్న, మాజీ అధ్యక్షులు పసుపులేటి రాజు, టంకశాల హనుమంతు, దబ్బిడి మంజు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, సుమలత, సంపత్ కుమారి , నాయకులు పూజారి శివ, గ్యాస్ క్రిష్ణ, కొండాపురం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి
# ముఖ్యమంత్రి పుట్టపర్తికి రాక





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పుట్టపర్తికి వస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఉదయం పుట్టపర్తికి చేరుకొని సత్యసాయి సమాధిని సందర్శించుకుని 12:20 గంటలకు తిరిగి వెళ్తారు. ఉపరాష్ట్రపతి ముఖ్యమంత్రి రెండు రోజులపాటు పుట్టపర్తి లోనే ఉంటున్నారు. శనివారం ప్రత్యేక హెలికాప్టర్లు వీరు పుట్టపర్తికి చేరుకుంటున్నారు. ఆదివారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపము ర్ముకు స్వాగతం పలికి అనంతరం సత్యసాయి జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ ఉన్నారు.తిరిగి 12 గంటల తర్వాత పుట్టపర్తి నుంచి తిరిగి వెళ్ళనున్నారు.
నేడే రాష్ట్రపతి రాక... భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం 10:30 కి ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అనంతరం శతజయంతోత్సవాలలో పాల్గొని తిరిగి 12 20 కి పుట్టపర్తి నుంచి వెళ్లనున్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంలో ఆకట్టుకున్న వివిధ రకాల స్టాల్స్

- కొనుగోలుకు ఎగబడుతున్న భక్తులు
- రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చి స్టాల్స్ ఏర్పాట్లు
- డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో పర్యవేక్షణ





**స్టాల్స్ ను పరిశీలించిన మంత్రి సవితమ్మ.....**

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చి సరాస్ మేళా (వివిధ రకాల స్టాల్స్) ఏర్పాటు చేశారు. పుట్టపర్తి లోని ఎనుములపల్లి వద్ద దాదాపు రెండు ఎకరాల స్థలంలో ఈ స్టాల్స్ ను డి ఆర్డిఏ పిడి నరసయ్య, రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 స్టాల్స్ ఏర్పాటు చేయగా రాష్ట్రాల నుంచి మరో 10 స్టాల్స్ ను ఇక్కడ ఏర్పాటు చేశారు. 25వ తేదీ వరకు కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**మహిళ స్వయం సమృద్ధి సంఘాలచే ఏర్పాటు...డిఆర్డిఏ నరసయ్య**

రాష్ట్రంలో మహిళా సమృద్ధి సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను ఈ స్టాల్స్ లో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్టాల్స్ ఏర్పాటు నిమిత్తం వచ్చే నిర్వాహకులు వారి సహాయకారిగా వచ్చే సైతం ఇక్కడ ఉచితంగా అన్ని వసతులు కల్పించడం జరిగిందని డిడి నరసయ్య పేర్కొన్నారు. వీరందరికీ ఉచితంగా వసతితోపాటు భోజనాలు సంబంధిత శాఖ ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ 45 లక్షలు ప్రభుత్వం కేటాయించినట్లు ఆ శాఖ పేర్కొంది.

**ఈ స్టాల్స్ లో ఏవేవి ఏర్పాటు చేశారంటే..**

సత్యసాయి జిల్లా నుంచి 20 స్టాల్స్ ఏర్పాటు చేయగా అశ్విన్ ఫుడ్ ప్రొడక్ట్ ఫార్మా వేద, ధర్మవరం పట్టుచీరలు, వివిధ మిల్లెట్స్, జ్యూట్ బ్యాగ్స్ ఆర్డిటి మెప్మా టింబక్టు కలెక్టివ్ ఆర్టిఫిషియల్ వస్తువులు, జువెలరీ నేచర్ ఫ్రెష్ ఏర్పాటు చేయగా మిగతా జిల్లాల నుంచి మట్టి వస్తువులు డ్రెస్ మెటీరియల్ లెదర్ పప్పెట్స్ పాలకోవా, పెన్ కలంకారి, కాటన్ సారీస్, పికిల్స్, వివిధ రకాల స్వీట్స్, పూతరేకులు, ఉప్పాడ సారీస్ మ్యాంగో జెల్లి, కాజు, రాజ్మా, హల్వా పోచంపల్లి సారీస్ తదితర ఐటమ్స్ ఈ స్టాల్సులలో పొందపరిచారు.

పుట్టపర్తి లోని ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఏర్పాటు చేసిన స్టాల్స్ ను బీసీ వెల్ఫేర్, చేనేత శాఖామాత్యులు సవితమ్మ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ స్టాల్స్ ను ఎవరెవరు ఎక్కడెక్కడ నుంచి వచ్చి ఏర్పాటు చేశారో అడిగి తెలుసుకున్నారు.

వ్యాపారాలు బాగానే ఉన్నాయి... మహిళా సంఘాలు

తామందరం వివిధ రాష్ట్రాల నుంచి తాము తయారుచేసిన వస్తువులు తినుబండారాలు తీసుకొచ్చి ఇక్కడ స్టాల్స్ లో ఏర్పాటు చేశాం. సత్య సాయి శత జయంతోత్సవాలు కావున లక్షలాదిమంది భక్తులు తరలి రావడం తమ వ్యాపారాలు కూడా బాగానే ఉన్నాయని మహిళా సంఘాల సభ్యులు పేర్కొన్నారు.



## నేడు సత్యసాయి
# డీమ్డ్ యూనివర్సిటీ స్నాతకోత్సవం



శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి లోని సాయి కుల్వంత్ సభ మందిరంలో సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవం శనివారం సాయంత్రం జరగనుంది. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ మందిరం నందు నిర్వహించే ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. శ్రీ సత్యసాయి విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులలో 18 మందిని పిహెచ్డీలు.. 20 మందికి గోల్డ్ మెడల్స్. 526 మందికి డిగ్రీలను ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ద్వారా ప్రధానం చేయనున్నారు.

# రాప్తాడులో ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం

**-స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-త్వరలోనే విగ్రహ ఏర్పాట్లు ప్రారంభం**

రాప్తాడు మేజర్ న్యూస్ :రాప్తాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీమంత్రి, టిడిపి నాయకులు పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీకారం చుట్టారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత శుక్రవారం సాయంత్రం టిడిపి నాయకులతో కలిసి విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక నాయకులు ప్రతిపాదించారు. దీంతో పాటు రెండు మూడు చోట్ల వారు స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియో



జకవర్గానికి అందించిన సేవలకు గాను ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవీంద్ర విగ్రహాలు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని.. త్వరలోనే ఎందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ మంత్రి శైలజానాథ్‌కు మాతృ వియోగం

**సంతాపం తెలిపిన వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి**





నార్పల మేజర్ న్యూస్ మాజీ మంత్రి, వైసీపీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి సాకే గంగమ్మ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలియగానే వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి,వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి నాయక్‌నగర్‌లోని శైలజానాథ్ ఇంటికి చేరుకుని గంగమ్మ మృతదేహానికి నివాళి అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఆయనతో పాటు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, ఎంపీపీ నాగేశ్వరరావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, మండల ప్రధాన కార్యదర్శి చిగిచెర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున తెలిపారు.. ఈ సందర్భంగాభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర మహాసభ గోడపత్రికలను పట్టణ టూటౌన్ సీఐ రెడ్డప్ప ఆవిష్కరించారు. అనంతరం ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు తిరుపతి నగరంలో డిసెంబర్ 12, 13 ,14 తేదీలలో జరుగనున్నాయి అని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని తెలిపారు.ఈ మహాసభలు విద్యార్థుల భవిష్యత్తు కోసం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం నిరంతరం ఎస్ఎఫ్ఐ తోడుగా అండగా నిలవాలని ఆ రకంగా భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ నాయకత్వం పనిచేయాలని సూచించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున మాట్లాడుతూ డిసెంబర్ 12న ర్యాలీ బహిరంగ సభ ఇందిర మైదానంలో నిర్వహిస్తున్నామని దీనిలో వేలాదిగా విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి 500 మంది ఎంపిక చేయబడిన ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై రాష్ట్ర విద్యారంగా అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని మెస్ ఛార్జీలు పెంచాలని తెలిపారు. ఈ సమస్యలన్నింటిలపై 25వ రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తామని తెలియజేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించి పనిచేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమన్ శ్రీనాథ్ యూనస్ అఖిల్ ఇమ్మానుయేల్ నాయకులు ప్రణీత్ కృష్ణ రవి పాల్గొన్నారు.

# పాంచ జన్య పాఠశాలలో ఉచిత వైద్య పరీక్షలు



**హిందూపురం మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణం లోని పాంచజన్య పాఠశాల లో యాజమాన్యం శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జక్కా నరేంద్ర (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రఫ్సీ( మాస్టర్ ఆఫ్ సర్జన్),డాక్టర్ కరిష్మా(గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు వైద్య సేవలు అందజేశారు. పాఠశాల అధ్యక్షులు పి.ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తి ఎంతో విలువైనది. ప్రతి సంవత్సరం అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నాము అన్నారు. పుర ప్రజల కోసం తరచుగా మెగా ఉచిత వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్. నందు కుమార్ , హెచ్ఎం గాయత్రి , ఏవో భాస్కర్ , సూపరిటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు ఉపాధ్యాయులకు క్లస్టర్ మీటింగ్..

**అందరూ తప్పక హాజరు కావాలి...విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు**



రామగిరి మేజర్ న్యూస్: నేడు రామగిరి మండలంలోని ఉపాధ్యాయులందరికీ క్లస్టర్ మీటింగ్ నిర్వహించబడుతోందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మీకు సంబంధించిన క్లస్టర్ లో తప్పక హాజరు కావాలి అని, ఉన్నత పాఠశాలలు మరియు రెసిడెన్సీ పాఠశాలలు ,పీజిటి,టీజిటి స్కూల్ అసిస్టెంట్, పీడీ, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ వారు, ఐఇఆర్పీ %×% లు అందరు, మరియు రెసిడెన్సీ ప్రిన్సిపాల్స్ ( , ఆదర్శ పాఠశాలలు కేజీబీవీ ఎం జె పి ) రామగిరి లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందు హాజరు కావాల్సిందిగా తెలియజేస్తున్నాము అని, అలాగే క్లస్టర్ మీటింగ్ 1:00 నుంచి 5 గంటల వరకు జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు.

# మహిళా కార్యకర్తను పరామర్శించిన తెదేపా నాయకులు..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం పేరూరు పంచాయతీ మండల తెలుగు యువత కార్యదర్శి బోయ రామాంజి అమ్మ చంద్రమ్మకు పక్షపాతం వచ్చి గత వారం రోజులుగా అనంతపురం ఆస్పత్రి నందు చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా చంద్రమ్మను మండల టిడిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని గూర్చి ఆరా తీశారు. తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు ,లింగా శ్రీధర్ నాయుడు, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, దుబ్బార్లపల్లి బూత్ కన్వీనర్ ఓబుళపతి, చెరకూరి రవి, తదితరులు పరామర్శించారు.

# సాకే శైలజనాథ్ తల్లి మృతికి సంతాపం

## తెలిపిన కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేష్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాకే శైలజనాథ్ తల్లి సాకే గంగమ్మ అనంతపురంలో నాయక్ నగర్ లో మృతి చెందారు. సమాచారం అందు కున్న ధర్మవరం కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేష్ వారి స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సాకే గంగమ్మకు భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి ప్రసాదించాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్

## ఏ బి డి యం పోర్టల్‌లో రిజిస్ట్రీ చేసుకోవాలి

**అనంతపురం, మేజర్ న్యూస్,**అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్, హాస్పిటల్ క్లినిక్స్, ప్రారంభించే ప్రతి ఒక్కరూ డాక్టర్స్, స్టాఫ్ నర్సు, హెచ్ పి ఆర్, అనగా హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ రిజిస్ట్రీ కోసం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్, ( ఏ బి డి ఎం ) పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఈ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం హెచ్ ఎఫ్ ఆర్ అనగా హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ నందు నమోదు చేయని వారిపై ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ను అనుసరించి ఆసుపత్రి పర్మిషన్ , రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసేందుకు అనర్హులని ఆమె తెలిపారు ఇప్పటికే నిర్వహణలో వున్న ఆసుపత్రుల వారు కూడా విధిగా 15 రోజులలోగా తప్పని సరిగా ఏ బి డి యం పోర్టల్ లో ఎచ్ పి ఆర్ ,ఎచ్ ఎఫ్ ఆర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఉన్నత అధికారుల తనిఖీలలో చూపించాలని తెలిపారు లేనిపక్షం లో లైసెన్స్ రద్దు చేయబడునని తెలిపారు

# రాష్ట్ర యువ మోర్చా బిజెవైఎమ్ యూత్ ప్రెసిడెంట్‌ని

## కలిసిన జిల్లా జై గౌడ అధ్యక్షులు బండారి లక్ష్మణ్ గౌడ్



అనంతపురం, మేజర్ న్యూస్,అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన లక్ష్మణ్ గౌడ్ రాష్ట్ర యువ మోర్చా బిజెవైఎమ్ యూత్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ సునీల్ రెడ్డిని శాలువాతోను, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గౌడ్ తో పాటు రాఘవ, శ్రీనివిసులు, నరసింహ, బాషా, రామకృష్ణ లు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రజా వేదిక ముఖ్య ఉద్దేశం

**- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర,మేజర్ న్యూస్: ప్రజా వేదిక ద్వారా నియోజకవర్గ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నలుమూలల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలనుండి అర్జీలను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్వీకరించారు. రైతులు భూ సమస్యలు, వన్ బి , అడంగల్ , పట్టాదారు పాసుపుస్తకం, ప్రభుత్వ ఇల్లు, ఆసుపత్రి బిల్లులు , వంటి సమస్యలను ప్రజలు అర్జీల రూపం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వివరించారు. అనంతరం ప్రజా సమస్యలు విన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి ప్రజల సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అన్ని మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 100% సబ్సిడీ తో రైతులకు తోటలు పెంచుకోవడానికి ప్రోత్సాహం

**గుడిబండ మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుడిబండ మండలంలోని 16 గ్రామపంచాయతీలకు గాను 303 ఎకరాలు పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం మంజూరు చేసింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో రైతులు దానిమ్మ మామిడి గులాబీ మల్లె టెంకాయ చెట్లు నిమ్మ తోటలు పెంపకానికి రైతులు అందిస్తున్న 100% జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సబ్సిడీతో రైతులు సాగు చేస్తున్న ముత్తకూరు పంచాయతీలోని కె.కె.పాళ్యం రైతు చిత్తప్ప,అలాగే కొంకల్లు పంచాయతీలోని పూజారిపల్లి రైతులు గోవిందప్ప,చిత్తప్ప,ల ఏపీవో జగదీష్ క్షేత్రస్థాయిలో పర్యటించి 100% ప్రభుత్వం అందించే రాయితీలు పొందాలని ఈ సందర్భంగా ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమలగౌడ్ పవిత్రమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందప్ప,రమేష్ పాల్గొన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుడిబండ మండలంలోని 16 గ్రామపంచాయతీలకు గాను 303 ఎకరాలు పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం మంజూరు చేసింది. మండలంలోని



అన్ని గ్రామ పంచాయతీలో రైతులు దానిమ్మ మామిడి గులాబీ మల్లె టెంకాయ చెట్లు నిమ్మ తోటలు పెంపకానికి రైతులు అందిస్తున్న 100% జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సబ్సిడీతో రైతులు సాగు చేస్తున్న ముత్తకూరు పంచాయతీలోని కె.కె.పాళ్యం రైతు చిత్తప్ప,అలాగే కొంకల్లు పంచాయతీలోని పూజారిపల్లి రైతులు గోవిందప్ప,చిత్తప్ప,ల ఏపీవో జగదీష్ క్షేత్రస్థాయిలో పర్యటించి 100% ప్రభుత్వం అందించే రాయితీలు పొందాలని ఈ సందర్భంగా ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమలగౌడ్ పవిత్రమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందప్ప,రమేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ తెదేపా బిసి సెల్ అధ్యక్షుడుగా మారుతి ప్రసాద్

**-ఘనంగా సన్మానించిన తెదేపా శ్రేణులు**



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిఎస్ మారుతి ప్రసాద్ మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కే నరసింహమూర్తి, సింగల్ విండో డైరెక్టర్ దాదు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, తముడేపల్లి హనుమంతరాయ తదితరులు ఆయన ఘనంగా శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మారుతి ప్రసాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండముల తిప్పేస్వామి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లు నమ్మి నాకు ఈ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ హెూదా కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజా ఉద్యమంగా కోటి సంతకాల కార్యక్రమం

**ప్రజలలో పెద్ద ఎత్తున బ్రహ్మరథం**
**రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో కార్యక్రమం**



అనంతపురం, మేజర్ న్యూస్,అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని అనంతపురం రూరల్ మండలంలోని రుద్రంపేట పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటుపరం చేసి పేదలకు వైద్య విద్యను దూరం చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగింది. ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతూ ప్రైవేటు పరం కాకుండా అడ్డుకుంటామని వారు తెలిపారు. పెద్ద ఎత్తున అవగాహన కలిగి ఉన్న ప్రజలు రానున్న కాలంలో వైఎస్సార్సీపీ చస్తున్న ఎలాంటి పోరాటాలనైనా తాము అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. ఈరోజు రుద్రంపేట పంచాయతీ పంతుల కాలనీనందు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమముకార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి, వార్డు మెంబర్ సుభద్రమ్మ, షేక్ షా వలి, , వెంకట్రాముడు, షాషావలి, కాజా,అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి, నాగమణి, పాల్గొన్నారు.

# "శబరిమల వెళ్ళు యాత్రికులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి"

**డా. ఈ.బి.దేవి.డి యం ఎచ్ ఓ**

అనంతపురం, మేజర్ న్యూస్, శబరిమల వెళ్ళు యాత్రికులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి పలు సూచనలు చేశారు శబరిమల యాత్రకు వెళ్లి నదుల్లో స్నానం చేసేటప్పుడు మీ ముక్కును మూసుకోవాలని మీ ముక్కులోకి నీరు చేరకుండా మీ ముక్కును మూసుకొని ఉండేలా జాగ్రత్త వహించా లని తద్వారా ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందకుండా అరికట్టడమే కాకుండ తమకు సోకకుండ వుంటుందని తెలిపారు,అలాగే యాత్రికులకు ఒంట్లో నలతగా అనిపిస్తే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రం నుంచి వైద్య సహాయం తీసుకోవడంలో ఏమాత్రం ఆలస్యం చేయకూడదని, రెగ్యులర్ గా వాడే మందులను తీర్థయాత్ర సమయంలో మానేయకూడదని ఇప్పటికే మీరు ఏదైనా అనారోగ్యానికి చికిత్స పొందుతున్నట్లయితే యాత్ర సమయంలో ను ఔషదాలు, ప్రిస్క్రిప్షన్ లను మీ వెంట ఉంచుకోవాలని, తీర్థయాత్రలకు వెళ్లడానికి ముందే నడక ,కొన్ని వ్యాయామాలు ప్రాక్టీసు చేయడం ఉత్తమమని , తీర్థయాత్ర సమయంలో పరిశుభ్రమైన గోరువెచ్చని నీటిని మాత్రమే త్రాగాలని అలాగే ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని ,అలాగే తాజాగా వండిన మూతలు వుంచిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండ టాయిలెట్లను ఉపయోగించా లని తరువాత మీ చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పలు వ్యక్తి గత ఆరోగ్య జాగ్రత్తలు తెలియపరచారు యాత్రికులు ఆరోగ్య జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించి శబరిమల యాత్ర పరిపూర్ణం చేసుకోవాలని కోరారు.

# సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ వాటర్ ప్లాంట్స్ కు ఆర్థిక సహాయం



గుడిబండ మేజర్:గుడిబండ లో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల జూనియర్ కళాశాల,రోళ్ళ లో కస్తూరి బాయి బాలికల గురుకులం లో 3.40 లక్షల విలువ గల రెండు 1000 లీటర్స్ సామర్థ్యం కలిగిన వాటర్ ప్లాంట్స్ ను ఈ రోజు ప్రారంభం చేయడం జరిగింది. ఈ రెండు ప్లాంట్స్ వల్ల 600 మంది బాలికలకు త్రాగు నీరు అందుబాటు లోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ జే ప్రతాప రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో అనంతపురము,శ్రీ సత్యసాయి జిల్లా లో ఉన్న అన్ని మండలాలో ప్రభుత్వ విద్యా సంస్థల లో మౌలిక సదుపాయాలు కల్పించిది ట్రస్ట్ కృషి కి విద్యార్థులు టీచర్లు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ బి ఐ మాజీ రీజినల్ డైరెక్టర్ శ్రీ ఎస్ ఎం ఎన్ స్వామి గారు రిబ్బన్ కట్ చేశారు,ముత్తూట్ ఫైనాన్స్ సి ఎస్ ఆర్ మేనేజర్ శ్రీ వై లక్ష్మీనారాయణ,విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ శ్రీమతి మంజుల మరియు సిబ్బంది పాల్గొన్నారు

# పరిశుభ్రతపై పెట్టు ఆరోగ్య భద్రతపై పట్టు



నార్పల మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా ఓ ఆనంద్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పచ్చదనం మరియు పరిశుభ్రత శిక్షణలో భాగంగా మాసివ్ క్లీనింగ్ కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్ కి మేజర్ పంచాయతీ వారు గ్లౌజులు, మాస్కులు మరియు జాకెట్లు అందజేశారు. మేజర్ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ, బేల్దారు కాలనీ, గారబావికొట్టాల, మసీదు కట్ట తదితర ఏరియాలలో ఉన్న డ్రైనేజి కాలువలను పరిశుభ్రం చేశారు. మొత్తం 50 మంది పాల్గొని చేస్తున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో మమతా దేవి పరిశీలించారు. అలాగే పంచాయతీ పారిశుధ్య కార్మికులను బృందాలుగా విభజించి పలు ఏరియాలలో ఉన్న డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయటం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మమతా దేవి, డిప్యూటీ ఎంపీడీవో గట్టు శ్యామల, బొందలవాడ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు(టీవోటీ), సచివాలయ కార్యదర్శి పరశురాం, మండలంలో గల అన్ని పంచాయతీల పిడిఓలు, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ తీర్థం పుచ్చుకున్న తెలుగు తమ్ముళ్లు

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో పది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మండల పరిధిలోని గుడిపల్లి గ్రా మంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని వదిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపీ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్న తిమ్మప్ప, దొనమ్మ, మారుతి, మారెక్క, సెట్టూరు గంగాధర్, లక్ష్మి, ఆంజనేయులు, గొల్ల శివ శంకర్, గొల్ల చందన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చక, వైసీపీ పార్టీలో చేరామన్నారు. నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడే మాజీ ఎంపీ రంగయ్యకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ వీడి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరామని వారు అన్నారు. అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్య వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని ఘనంగా సత్కరించిన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నియోజకవర్గ 4వ క్లస్టర్ ఇంచార్జ్ గా వన్నూరప్ప నియమితులైన సందర్భంగా 10వ డివిజన్ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు.



క్లస్టర్ ఇంచార్జ్ గా రెండవసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి వన్నూరప్ప కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కో క్లస్టర్ బోయపవన్, యూనిట్ ఇన్చార్జిలు మహేంద్ర, టైలర్ సీనా, రామసుబ్బయ్య, నరేంద్ర చౌదరి, సంజీవ రాయుడు వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు జూటూరు నాగరాజు, కడ్డీ శ్రీనివాసులు బూత్ ఇన్చార్జిలు పద్మావతి, రాజేష్ నాయుడు ఈశ్వరమ్మ ,ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అరటి రైతులను ఆదుకోండి

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గిట్టుబాటు ధర దక్కక.. నష్టపోతున్న జిల్లాలో అరటి సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో వేలాది ఎకరాల్లో సాగు చేసిన అరటి సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ను హార్టికల్చర్ హబ్బు చేస్తామని చెప్పడమే గాని హార్టికల్చర్ పండించిన పంటలు ఇలా గిట్టుబాటు ధర లేక రోడ్లమీద పారేశారనీ ఎంపీకి వివరించారు.ప్రభుత్వం బాధ్యత తీసుకొని అరటి టన్నుకు రూ.20,000 చొప్పున కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రైవేట్ వ్యాపారులు కుమ్మక్కై మార్కెట్ ధరను రూ.15 వేల నుంచి ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు కుదిస్తూ రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీశారని ఆయన విమర్శించారు. వ్యాపారుల దోపిడీ నుండి రైతులను కాపాడాలంటే మార్కెట్ జోక్యం తప్పనిసరని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతు సంఘం నాయకులు వేలూరు కృష్ణుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ నిధులు రాలేదు కానీ ఎమ్మెల్యే సొంత నిధులు ఎక్కడ?

**ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే బెల్ట్ షాపులు**

**ప్రజాధనాన్ని కొల్లగొట్టడం... సొంత నిధులని చెప్పుకోవడం**

**నిజాలు మాట్లాడితే నాపై ఆరోపణలా?**

**నేను విమర్శిస్తే, ఎమ్మెల్యే పనులు వేగవంతం చేస్తారు**

**దేవరకొండపై నేషనల్ గ్రీన్ ట్రిబనల్ కు ఫిర్యాదు - మాజీ ఎంపీ తలారి రంగయ్య**

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిధులు నియోజకవర్గానికి రావు కానీ, ఎమ్మెల్యే సురేంద్ర బాబు సొంత నిధులు ఎక్కడ అభివృద్ధి చేశాడంటూ మాజీ ఎంపీ తలారి రంగయ్య ఘాటు విమర్శలు చేశారు. మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో కోటి సంతకాలు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు బెల్ట్ షాపులు, ప్రజాధనాన్ని కొల్లగొట్టి, సొంత నిధులు అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపీ అన్నారు. దేవరకొండపై పర్మిషన్లు రాకపోయినా, బాంబులు పెట్టి బ్లాస్టింగ్ చేయడంతో, గ్రీవెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే, తప్పుడు ప్రచారం ఎమ్మెల్యే చేయిస్తున్నారు. దేవరకొండ పై భారీ బ్లాస్టింగ్ను, ఆపి, వన్యప్రాణాలను, కొండపై ఆధారపడే జీవాలకు నష్టం కలుగుతుందని గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తే, సెట్టూరు తహసిల్దార్ ఈశ్వరమ్మతో అన్ని పర్మిషన్లు ఉన్నాయని, తప్పుడు ప్రచారం ఎమ్మెల్యే చేయించారన్నారు. ఇదే విషయంపై పర్మిషన్లు ఉన్నాయని ప్రకటించిన అధికారులపై, నేషనల్ గ్రీన్ ట్రిబునల్ కు ఫిర్యాదు చేశానని మాజీ ఎంపీ అన్నారు. దేవరకొండ బ్లాస్టింగ్ వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు, వన్యప్రాణులు భయభ్రాంతులకు గురయ్యారు అన్నారు. కంబదూరు, శెట్టూరు, కుందుర్పి మండలాల నుండి ఇసుక మట్టి మద్యం ఎమ్మెల్యే మాఫియా చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు వేలకోట్ల అధిపతివని, పేదవాడి డబ్బులు అవసరమా అంటూ, ఎమ్మెల్యే పై ఘాటు విమర్శలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లిన వైసీపీ ప్రభుత్వం నుండి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల క్షేమం కోరి ఆర్డిటి రెన్యువల్ కోసం పాదయాత్ర చేస్తే, రంగయ్య మోకాళ్ళ మీద నడవాలంటే ఇకశకనం చేశారని, ఎమ్మెల్యే పై మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధర రాష్ట్రమంతా రైతులు కంటతడి పెట్టుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించిన కొనుగోలు ధరకు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే పది రోజుల్లో రైతుల కోసం ధర్నా ఏర్పాటు చేస్తానని మాజీ ఎంపీ తలారి రంగయ్య ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల బండ్ల చంద్రశేఖర్, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, రైతులు పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బాడీ బిల్డింగ్ పోటీల్లో గెలుపొందిన బాడీ బిల్డర్లకు అభినందనలు

### ఎమ్మెల్యే కందికుంట

### ఐబిబిఎఫ్ అధ్యక్షులు స్వామి రమేష్ కు అభినందనలు

కదిరి, మేజర్ న్యూస్ : ప్రపంచ బాడీ బిల్డింగ్ పోటీలు ఇటీవల కాలంలో జరిగిన ఇండోనేషియాలోని బతంగ్‌లో జరిగిన ప్రపంచబాడీ బిల్డింగ్ మరియు ఫిజిక్ స్పోర్ట్స్ విభాగాలలో గెలుపొందిన భారతీయ బాడీ బిల్డర్లకు కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, శ్రీ సత్యసాయి జిల్లా బాడీ బిల్డింగ్, ఫిట్నెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభినందించారు. పట్టణంలోని లోటస్ జిమ్ నిర్వాహకులు, శ్రీ సత్య సాయి జిల్లా బాడీ బిల్డర్స్, ఫిట్నెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక జిమ్ లో శుక్రవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ఇండోనేషియాలోని బతంగ్ లో ప్రపంచ బాడీ బిల్డింగ్ పోటీల్లో తమిళనాడుకు చెందిన శర్వనన్ మణి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి ప్రతిష్టాత్మక “మిస్టర్ యూనివర్స్” టైటిల్‌ను సాధించాడన్నారు. అదే విధంగా దేశానికి అత్యధిక మెడల్స్ సాధించి పెట్టి క్రీడాకారులు భారత దేశ కీర్తిని ఇనుమడింపజేశారన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ బాడీబిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామిరమేష్ కుమార్ నాయకత్వంలో ఈ ఘన విజయాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ది ఆంధ్ర బాడీబిల్డర్స్ అసోసి యేషన్ తరపున మరెన్నో పథకాలు రానున్న రోజుల్లో తీసుకురావాలని కోరారు. దిఆంధ్ర బాడీ బిల్డర్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు శ్రీనివాసరాజు, గల్లా శ్రీనివాస్, జగన్ తదితరులకు అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి జిమ్ సభ్యులకు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు డాక్టర్ జానకిరామ్, సురేష్ కుమార్ రెడ్డి, హనీఫ్, పివిఆర్ గణేష్, షామీర్,నూర్ మహమ్మద్, గౌస్, ఓబుల్ రెడ్డి, లోటస్ జిమ్ సిబ్బంది జాఫర్, దివ్యాంత్, దీపక్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.



### దర్గా హొన్నూరు నుండి ఉరవకొండకు కాలేజీ విద్యార్థులకు

## ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి

**ఉరవకొండ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు దృష్టికి తీసుకెళ్లిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : దర్గా హొన్నూరు నుండి ఉరవకొండ పట్టణానికి విద్యాభ్యాసం చేయడానికి విద్యార్థులు రాకపోకలకు బస్సు సౌకర్యం కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ ఉరవకొండ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాజు మాట్లాడుతూ దర్గా హొన్నూరు, గోవిందవాడ, కలవెల్లి తిప్ప, పాల్తూరు తదితర గ్రామాల నుండి విద్యార్థులు విద్యాభ్యాస కోసం ఉరవకొండ పట్టణానికి వస్తుండటంతో బస్సు సౌకర్యం సరిగ్గా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. విద్యార్థులు వెళ్లే బస్సులో అదే ప్రాంతానికి చెందిన ప్రజలు కూడా ప్రయాణిస్తుండడంతో విద్యార్థులకు కనీసం నిలబడి ప్రయాణించడానికి కూడా వీలు లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు నిన్నటి రోజున ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి ఉరవకొండ డిపో మేనేజర్ కి వారం రోజులలోపు ఉరవకొండ నుంచి దర్గా హొన్నూరు కి విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. కావున డిపో మేనేజర్ స్పందించి విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయవలసిందిగా ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలుస్వామి, రఘు, మన్సూర్ వలి, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.



## సాకే గంగమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, వైసీపీ నాయకులు శైలజనాథ్ తల్లి సాకే గంగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య శైలజనాథ్ నివాసానికి చేరుకొని సాకే గంగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి శైలజనాథ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మాజీ ఎంపీ తలారి రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాలుమూరు రాజగోపాల్, వైసిపి నాయకులు, తలారి రంగయ్య అనుచరులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ మెడికల్ కళాశాలల.. ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలి

**- అంబేద్కర్ విగ్రహం వద్ద చెవిలో పూలు పెట్టుకొని పిడిఎస్ యూ నాయకుల నిరసన**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ 17 మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో కూటమి ప్రభుత్వం.. ప్రైవేటీకరణ చేయడానికి విరమించుకోవాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పిడిఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులు చెవిలో పూలు పెట్టుకొని.. ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరేంద్ర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, జిల్లా నాయకులు ఉదయ్ బాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలో కేంద్రం అనుమ మంజూరు చేసి .. నిర్మాణం చేపట్టిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ మెడికల్ కళాశాలలను . పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పి.పి. పి) పేరుతో జీవో నెం. 107, 108 లను తీసుకొచ్చి.. కార్పొరేట్ శక్తులకు ఆస్పత్రులను అప్పగించడం వల్ల.. పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా తయారవుతుందని విమర్శించారు. వెంటనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోకపోతే.. పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హేమంత్, సతీష్, రాహుల్, ఉదయ్ బాబు, ఉదయ్ కిరణ్, ప్రసాద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లికల్లుగ్రామాన్ని ముంపు నుండి రక్షించండి..

**- ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన వాల్మీకి సేవాదళ్ సంఘం నాయకులు**



తాడిపత్రి, మేజర్ న్యూస్: సింగనమల మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామాన్ని డ్యాం ముంపు నుండి రక్షించాలని వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య, పుష్ప నారాయణ రెడ్డి అనంతపురం జిల్లా ఆర్డీవో కేశవ నాయుడు ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఆర్డీవో కేశవ నాయుడును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఉల్లిక ల్లు గ్రామం సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉల్లికల్లు గ్రామ పరిసరాల్లో ఉన్న డ్యాం కారణంగా ఇంటి పునాదుల కింద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో గ్రామం మొత్తం ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు అని తెలిపారు. కావున గ్రామ సంరక్షణ, ప్రజల భద్రత కోసం చొరవ తీసుకొని సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవాదళ్ నాయకులు, ఉల్లికల్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి : -ఎంపీడీవో విజయలక్ష్మి



రాప్తాడు మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీలో అధికారులు ప్రజాప్రతినిధులు పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గాడ్స్ కలిసి ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో పారిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రధాన రహదారులన్నీ పారిశుద్ధ కార్మికులచే పరిశుభ్రం చేయించారు . ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాల్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆసుపత్రిలో రచ్చ రచ్చ

**కూటమి ప్రభుత్వాన్ని నమ్ముకున్నందుకు నిలువునా ముంచేశారు**

**శానిటేషన్ వర్కర్ల తీవ్ర ఆవేదన**

**శానిటేషన్ వర్కర్లు, కాంట్రాక్టర్ మధ్య మాటల యుద్ధం**

**రోడ్డుపై భిక్షాటను చేస్తూ వర్కర్ల వినూత్న నిరసన**

**ఆసుపత్రిలో అలజడి**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ కాంట్రాక్టర్ వర్కర్లు సూపర్వైజర్ల మధ్య ఘర్షణ కొనసాగింది. ఈనెల 21వ తేదీ నుంచి శానిటేషన్ వర్కర్లు నిరవధిక సమ్మెకు దిగుతున్న నేపథ్యంలో వారు తమ విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్నట్లు హెచ్చరించారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి భిక్షాటన చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించి అనంతరం ఆసుపత్రికి చేరుకున్న నేపథ్యంలో కాంట్రాక్టర్ డ్యూటీలను కేటాయించేందుకు పిలిపించారు. దీంతో వారితో మాట్లాడే క్రమంలో కార్మికులను కొనసాగించేందుకు తమ షరతులను ఒప్పుకోవాలని వారిపై వత్తిడి తెచ్చారు. దీంతో కార్మికులు కార్మిక నాయకులు ఒక్కసారిగా వారిపై తిరగబడ్డారు. గత ఏళ్ల తరబడిగా ఆసుపత్రిలో ప్రాణాలకు తెగించి శానిటేషన్ పనులను చేస్తున్నామని ప్రస్తుతం తమకు ఇలాంటి గౌరవం దక్కడంపై వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో కాంట్రాక్టర్ మరియు శానిటేషన్ వర్కర్లు కార్మిక నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఏకంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే తీరుగా మారిపోయింది. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని వారిని వారించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోయిందని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### కూటమి ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేసింది

కూటమి ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతూ తమకు తీరని అన్యాయం చేసిందంటూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని నమ్ముకున్నందుకు తమ బ్రతుకులు రోడ్డుపై పడే పరిస్థితి నెలకొందని వాపోయారు. కనీసం తమపై జాలి చూపే వారే కరువయ్యారని మండిపడ్డారు. అధికారులు కేవలం నామమాత్రంగా వ్యవహరిస్తూ తమను తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఇంకా జగన్‌రెడ్డి పాలన నడుస్తోందనుకుంటున్నారా..?

**3వ డివిజన్ బూత్ ఇన్చార్జ్ గోపాల్ దాడి మీద తీవ్రంగా స్పందించిన టిడిపి నాయకులు**

**దాడిని ఖండించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**ఆసుపత్రిలో గోపాల్ ను పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అర్బన్ టిడిపి నాయకులు**

**ఇలాంటి దాడులకు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిక**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసిపి నాయకులు ఇంకా జగన్ రెడ్డి పాలన సాగుతోందని అరాచకాలు దాడులకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అర్బన్ టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడవ డివిజన్లో బూత్ ఇన్చార్జ్ గోపాల్ పై వైసీపీ నాయకులు దాడి చేయడాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు పరామర్శించారు. దాడి ఎలా జరిగిందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అర్బన్ టిడిపి నాయకులు



మాట్లాడుతూ.. వైసిపి నాయకులు అధికారం పోయిన ఇంకా వారి సహజ దోరణి మారడం లేదన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇలాంటి దాడులు అనేకం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు కూడా ఇలాంటి దాడులు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఇలాంటి వాటిని ఉపేక్షించదని హెచ్చరించారు. కేవలం బూత్ ఇన్చార్జిగా నియమితులయ్యారన్న అక్కసుతో ఇలా దాడులకు పాల్పడతారా అంటూ నిలదీశారు. తాము కూడా ఇలాంటివి చేసినందుకు సిద్ధంగా ఉన్నామని.. కానీ మా అధినాయకుడు నేర్పిన క్రమశిక్షణ అడ్డుపడుతోందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి మీ జగన్ రెడ్డి కాదు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కాదన్నది గుర్తుపెట్టుకోవా లన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన కార్పొరేటర్ కుమారమ్మ భర్త కృష్ణమూర్తి, రాణి నగర్ షామీర్, హోటల్ సురేష్ రెడ్డి, బాబా, దూదేకుల దస్తగిరి, శివలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలా దాడులు చేస్తే భయపడే వెనక్కు తగ్గుతారనుకోవద్దని.. మీ అరాచకాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## నారాయణ పాఠశాలలో ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**సీఐ కరీం ముఖ్య అతిథిగా విద్యార్థులకు ప్రోత్సాహం**

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం నారాయణ పాఠశాలలో విద్యార్థుల్లో క్రీడా ధన్యతను పెంపొందించేందుకు "ప్రీమియర్ లీగ్" అంతర్గత క్రీడోత్సవాలను అత్యంత వేడుకల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనను నిర్వహణ కమిటీ ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన సీఐ కరీం, "క్రీడలు విద్యార్థులకు ఒత్తిడి నివారణతో పాటు నాయకత్వ లక్షణాలు, టైమ్ మేనేజ్‌మెంట్, టీం స్పిరిట్ వంటి విలువలు నేర్పుతాయి. చదువులోనైనా, జీవితంలోనైనా విజయానికి క్రీడల దోహదం ఎంతో ఉంది. ప్రతి విద్యార్థి ప్రతికూల పరిస్థితుల్లో మరింత ధైర్యంగా ఎదగాలి," అని ఉద్వేగంగా అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, నారాయణ కళాశాల హెడ్ కేశవరెడ్డి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముత్యాలు, మాట్లాడుతూ, క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా వుందని, ఆటగాళ్ల ప్రతిభను మరింత వెలికితీసేలా ముందడుగు వేస్తున్నామని వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భారీగా పాల్గొని



వేడుకను విజయవంతం చేశారు.ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజిక్, డ్యాన్స్, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బహుళ జట్లుగా జరిగనున్న లీగ్ పోటీల్లో విజేతలకు మొత్తంగా ప్రత్యేక బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.నారాయణ పాఠశాలలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీల ప్రారంభం.ముఖ్య అతిథిగా హాజరైన సీఐ కరీం విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్పష్టమైన సందేశాన్నిచ్చారు.కలతలను అధిగమించడంలో క్రీడాధ్యానానికి ప్రాముఖ్యత అన్న సీఐ.విద్యార్థుల ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి.విజేతలకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నారు.

## వైసిపి అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో
# కోటి సంతకాల సేకరణ..

**కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తాం..**

**జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తాం.. అనిల్ గౌడ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. 51 డివిజన్ మసీద్ సెకండ్ రోడ్డు వద్ద అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులతో పాటు పాదచారులు కూడా వచ్చి కూటమి విధానాలకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి.. కోటి సంతకాల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా కార్యకర్తలు అందరం ఒక్కతాటిపై పనిచేస్తామని అనిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు పుల్లారెడ్డి, హుస్సేన్, అబ్దుల్లా, జైన్ అహ్మద్ జిలాన్ నాగేంద్ర మహేష్ సాయి కందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: శుక్రవారం గుమ్మగట్ట మండలం ప్రజా దర్బార్ లో రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మండలంలోని వివిధ గ్రామాల ఎస్సీ కాలనీలో రోడ్లు డ్రైనేజీ కమ్యూనిటీ భవనాలు ఇతర మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు గలగల శ్రీను మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గ నాయకులు కలగోడు రాము మాదిగ గుమ్మగట్ట మండల ఇన్చార్జ్ సతీష్ మాదిగ రాయదుర్గం నియోజకవర్గం కో కన్వీనర్ సవారప్ప మాదిగ గలగల బీటీ రాజ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పాత స్థలంలోనే రూరల్ తహశీహల్దార్ కార్యాలయాన్ని నిర్మించాలి

**ఎమ్మెల్యేకు సిపిఎం నాయకులు విజ్ఞప్తి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురము రూరల్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలకు అనుకూలంగా ఉండేలా.. నగరంలోని టవక్లాక్ వద్ద ఉన్న పాత స్థలంలోనే.. నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించాలని... శుక్రవారం అనంతపురం ఎంపీడీవో కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నిర్వహించిన ప్రజా దర్బార్ లో సిపిఎం డివిజన్ కార్యదర్శి టి. రామాంజనేయులు ఆధ్వర్యంలో వినతి పత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం.. చుట్టూ 20 కిలోమీటర్లు గ్రామాలు ఉన్నాయని, ప్రస్తుతం హెచ్ ఎల్ సి కాలనీ వద్ద నిర్వహిస్తున్న రూరల్ మండల తహసిల్దార్ కార్యాలయానికి ప్రజలు రావాలంటే.. ప్యాసింజర్ ఆటోలు లేక.. నడిచి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. టవర్ క్లాక్ వద్ద గతంలో ఉన్న తహసిల్దార్ ఆఫీస్ పాత భవనాలను కూల్చివేసి.. సంవత్సరాల గడుసున్నా.. ఇంతవరకు నిర్మాణాలు చేపట్టలేదని, వెంటనే ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి, రూరల్ మండల ప్రజలకు అనుకూలంగా ఉండేలా త హసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా కక్షలు,
# కార్పణ్యాలే.. : ఎమ్మెల్యే దగ్గుపాటి

**అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి సమస్యలు విన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**మార్చి చివరి నాటికి టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే**

**త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంకల ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం**



**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్ల వైసిపి పాలన కక్షలు, కార్పన్యాలతో సాగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి ప్రజలు, కార్యకర్తలు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓప్పిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో టిడ్కో నిర్మాణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు తొలగింపు, వైసిపి నాయకులు తమ భూములు కబ్జా చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేశారని విమర్శలు చేశారు. 2014 నుంచి 19 వరకు ఎక్కడి వరకు నిర్మాణాలు ఉన్నాయో.. అక్కడికే పరిమితం చేశారన్నారు. వీటిపై రుణాలు తీసుకొని అప్పులు కూడా పెట్టి పోయారంటూ విమర్శలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మార్చి చివరి నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరులన్న కారణంతో 80 ఏళ్ల వృద్ధుల పింఛన్లు కూడా తొలగించారని... ఇలాంటి వాటినింటిని పరిశీలిస్తున్నామని.. త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. కొందరు వైసీపీ నాయకులు అమాయకుల భూములను కబ్జాలు చేస్తున్నారని.. వీటి పై చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని గతంలో హామీ ఇచ్చామని.. త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందన్నారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోవడం వల్ల ఆర్థికంగా సమస్యలు ఉన్నాయని.. అందుకే కొన్ని హామీల అమలు ఆలస్యం జరుగుతొందన్నారు. కానీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాత్రం కచ్చితంగా నిర్మిస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా త్వరలోనే నిర్మాణం చేపడతామన్నారు. వర్షాల కారణంగా డంపింగ్ యార్డ్ లో చెత్త తరలింపు ఆలస్యమైందని.. ఈ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోందన్నారు. ఇక్కడ ఉన్న చెత్తనంతా పూర్తిగా తొలగించి ఒక పార్కు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. నగరంలో ఎప్పుడు లేని విధంగా రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, రంగాచారి, కడియాల కొండన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను
# తక్షణమే పరిష్కరించాలి..

**ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, సిరాజుద్దీన్**




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేశ్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నర్సింహులు ప్రసంగిస్తూ.. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. ఇటీవల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల పునర్నిర్మాణంలో భాగంగా అన్ని సబ్జెక్టుల పాఠశాల సహాయకుల సమావేశం మండల కేంద్రాల్లో మాత్రమే నిర్వహించడం సబబు. అయినప్పటికీ ఒక్కో పాఠశాల 20 నుండి 30 కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల ఫేషియల్ అటెండెన్స్ వేయడానికి సమయం ఇవ్వాలని సెలవు రోజుల్లో పదవ తరగతి నూరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మినహాయిం చాలని, గత సంవత్సరం నూరు రోజుల శిక్షణా కార్యక్రమంలో పని చేసిన ఉపాధ్యాయులకు నేటి వరకు సిసిఎల్ ఇవ్వలేదని తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతి 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొన్న ఉపాధ్యాయులకు తక్షణమే సిసిఎల్ లు మంజూరు చేయాలని, ఇప్పటికే ఒక సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇంతవరకు సిసిఎల్ లు మంజూరు చేయలేదన్నారు. తక్షణమే లు మంజూరు చేయాలి. లేని పక్షంలో సిసిఎల్ ల కోసం ఏపీటిఎఫ్ సంఘ పక్షాన పోరాటం చేయవలసి వస్తుందని తెలపడమైనది. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వల్ల రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు తిమ్మప్ప చెన్నకేశవులు చిదంబ రెడ్డి తిప్పేస్వామి రామ్మూర్తి, నజీర్, అహ్మద్, కలీముల్లా, నాగరాజు, శ్రీనివాసులు, మహేష్, సోహైల్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో అయ్యప్ప భక్తులపై
# దాడి అమానుషం..

**బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** కేరళ వామపక్ష పార్టీ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వ విధానాలతో శబరిమల అయ్యప్ప భక్తులు తీవ్ర ఇబ్బందులు పడటం బాధాకరమని బిజెపి అనంతపురం జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శు క్రవారం అయ్యప్ప భక్తులకు జరుగుతున్నా అవమానాన్ని తీవ్రంగా ఖండించారు. అక్కడ భక్తులు పడుతున్న ఇబ్బందులను చూసి అయ్యప్ప భక్తులు శబరిమల వెళ్లాలంటే భయభ్రాంతులకు లోనవుతున్నారని ఆయన పేర్కొన్నారు. భక్తుల ఇబ్బం దులకు కేరళ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అక్కడి ప్రభుత్వ హైందవ వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. శబరిమల పవిత్ర క్షేత్రం పట్ల కనీస గౌరవం లేకుండా భక్తులకు ఏర్పాట్లు చేయడంలో కేరళ వామపక్ష ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిం దన్నారు. ఇలాంటి స్థితిలో అయ్యప్ప సేవాసంఘం, అమృతానందమయి మఠం వంటి ధార్మికసంస్థలు భక్తులకు సేవ చేయకుండా అడ్డుకోవడం చూస్తే హిందువుల పట్ల ప్రభుత్వానికి ఎంత వ్యతి రేకత ఉందో స్పష్టమవుతోం దన్నారు. శబరిమల పవిత్రతను దెబ్బతీసే ప్రయ త్నాలకు ఎల్డీఎఫ్ చేసే కుట్రలకు స్వస్తిపలకాలని పోతుల గంగాధర్ యాదవ్ డిమాండ్ చేశారు.



## న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తా.

**హైకోర్టు న్యాయవాది బాలాజీ యలమంజుల**

**హిందూపురం మేజర్ న్యూస్:** న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి బాలాజీ యలమంజుల పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల నేపథ్యంలో బరిలో ఉన్న బాలాజీ శుక్రవారం హిందూపురంలో న్యాయవాదులు కలిసి మద్దతు అభ్యర్థించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సుదర్శన్, రాజశేఖర్, సిద్దు, శివశంకర్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. అంతరం బాలాజీ సీనియర్ న్యాయవాదులతో పాటు జూనియర్ న్యాయవాదులను కలిసి ఎన్నికల్లో తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.తాను ఎన్నికల్లో గెలిచిన తర్వాత న్యాయవాదుల సంక్షేమ కోసం కృషి చేస్తానన్నారు. త్వరలో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రసాద్ రెడ్డి, కృష్ణమూర్తి, జగదీష్, సందీప్, పవిత్ర, భాగ్యలక్ష్మి, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై వచ్చే ప్రజలను.. కార్యాలయాల చుట్టు తిప్పుకోవద్దు

## -ప్రజాదర్బార్‌లో రూరల్ మండల అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

## -ప్రజల నుంచి వినతుల స్వీకరణ, విద్యుత్ ఏఈ పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే.. ప్రజలను.. పదే.పదే కార్యాలయాలు చుట్టు.తిప్పుకోవద్దని..ఎప్పటికప్పుడు పరిష్కరించాలని.. అనంతపురము రూరల్ మండల వివిధ శాఖల అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ప్రజా సమస్యలపై అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి.. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై ఆర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి



చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్ లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని.. దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మంది వరకు మరణించారన్నారు. రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసమస్య చెప్పిన సరిగా స్పందించడం లేదన్నారు. ఎస్.కె.యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.దివాకర్, తహశీల్దార్ మోహన్‌కుమర్,టిడిపి మండల నాయకులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పేదలు నివాసముంటున్న కాలనీలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

### -ఎమ్మెల్యే పరిటాల సునీతకు సీపీఐ నాయకుల విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలోని సొములదొడ్డి, ఇంద్రజిత్ గుప్తా నగర్, సదాశివన్ కాలనీల్లో 20 ఏళ్లుగా నివాసముంటున్న పేదల ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని శుక్రవారం అనంతపురము ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు సీపీఐ మండల కార్యదర్శి జి.నరేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనేక సంవత్సరాలుగా నివాసముంటున్న...ఇళ్ల పట్టాలు లేకపోవడంతో అభద్రతకు లోనవుతున్నారని, ప్రభుత్వ ఇళ్ల నిర్మాణాలకు అర్హత లేకుండా పోయిందని, బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పేదల నివాసలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. క్రిష్ణంరెడ్డిపల్లిలో రజకులు బట్టలు ఉతుక్కుకోవడానికి. దోభిఘాట్ నిర్మించారని, బోరు వేశారని.అయితే పైపులైను నిర్మించి..వారికి జీవనోపాధి కల్పించాలని కోరారు. గ్రామ ప్రజలకు సురక్షిత తాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు సీపీఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, నాయకులు ధనుంజయ, అక్కులన్న, కుళ్లాయప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరామర్శ



**నల్లచెరువు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బార్ బషీర్ అహ్మద్. కుమారుడు ఫయాజ్ అహ్మద్ ఆరోగ్యం బాగా లేకపోవడంతో బెంగళూరులో చికిత్స పొంది నివాసానికి వచ్చారు. శుక్రవారం ఫయాజ్ అహ్మద్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మహబూబ్ సాబ్, తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, బేకిరి నాగరాజు, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజనప్ప, బీజేపీ మైనార్టీ నాయకులు ఇంతియాజ్, సతీష్ చౌదరి, సినీ సుభాన్, తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి టీడీపీ నాయకులు ఆర్థిక సాయం



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కుమ్మర పేట నందు నివాసముండే హుస్సేన్ మియా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ ముబారక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు రూ.10 వేలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయచంద్ర, గుండు వారి పల్లి మాజీ సర్పంచ్ రామ్మోహన్, బూత్ కన్వీనర్ అలీ, వెంగమున్ని,నాగరాజు, డ్రైవర్ సాయి, అస్లాం, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.



## గోపులాపురంలో రచ్చబండ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని గోపులాపురం గ్రామం నందు రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాలు మరియు రచ్చబండ కార్యక్రమం గోపాలపురం నందు శుక్రవారం నిర్వహించారు. ప్రజల నుండి కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత ఎక్కువగా స్పందన వచ్చినది గ్రామంలో ఏ ఇంటికి వెల్లిన ప్రజల ఆదరణ చూస్తున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పార్టీల్లో బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైసీపీ నాయకులు హళ్లి నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, పెద్దారెడ్డి, మారెన్న, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న సోమందేపల్లి మండల వైసిపి నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ బ్రాహ్మణపల్లి గ్రామం నందు శుక్రవారం సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు సోమందేపల్లి మండల కన్వీనర్ గజేంద్ర, సోమందేపల్లి మండల, బ్రాహ్మణపల్లి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లిలో గడపగడపకు వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణపల్లి సర్పంచ్ జిలాన్ ఖాన్, కో ఆప్షన్ మెంబర్ రఫిక్ సాబ్, పెనుకొండ నియోజకవర్గ బూత్ కన్వీనర్ షేక్ ఇమామ్ వలి, మండల ఉపా ధ్యక్షులు ఈదుల బలాపురం ఆదినారాయణరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు మాధవ, మంజునాథ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు సురేష్, మండల ఉపాధ్యక్షురాలు శ్రావణి, బ్రాహ్మణపల్లి వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పల్లె క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

### జనసేన కన్వీనర్ రంగేపల్లి నాగరాజు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని హిందూ పురం రహదారిలో కొత్త పల్లె క్రాస్ వద్ద నాలుగు వైపుల స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని జనసేన మండల కన్వీనర్ రంగేపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నిత్యం సోమందేపల్లి మండల కేంద్రంలోని కొత్తపల్లి మీదుగా వేల సంఖ్యలో వాహనాలు రాకపోతే సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులతో పాటు, గ్రామస్తులతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడం వల్ల వాహనాలు అతి వేగంగా రావడం జరుగుతుందన్నారు. నాలుగు వైపుల నుంచి వాహనాలు రావడం చేత ఇక్కడ ఇప్పటికే అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ప్రయాణికులు చాలామంది గాయాలు పాలైనట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇక్కడ స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా సమాజ చైతన్య స్ఫూర్తి దాత చల్లా కిషోర్ చౌదరికి సన్మానం



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా కళ్యాణదుర్గం పౌర గ్రంధాలయంలో జరిగిన సమావేశంలో నిత్యం సమాజం చైతన్య పరిచే వినియోగదారుల ఏ విషయంలోను మోసపోకుండా చట్టం పై అవగాహన కల్పిస్తూ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ బోర్డర్ లో బాల్య వివాహాలు, అక్రమ సంబంధలు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ లాంటి వాటిపై విశ్రుతంగా అవగాహన లు కల్పిస్తు సమాజం చైతన్యం కోసం పరితపించే రాష్ట్ర ఉత్తమ సామాజిక, వినియోగ సేవా అవార్డు గ్రహీత, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరిని స్థానిక లైబ్రేరియన్ శ్రీనివాసులు, సరస్వతి విద్యా మందిరం ప్రధాన ఆచార్యులు కరణం తిరుమల రావు, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, ఉజ్వల హోమ్ నిర్వాహకురాలు శ్యామల, హెడ్ మాస్టర్స్ గోపినాథ్, కవి రాజన్న రోజ్లీ రాజేష్, గ్రంధాలయం సిబ్బంది రఘు, ఉమా, స్వాతి, తదితరులు ఘనంగా సన్మానం చేశారు.

## అర్హులందరికీ పక్కా ఇల్లు అందాలి... ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలం లో అర్హత కలిగిన నిరుపేదలందరికీ ప్రభుత్వం మంజూరు చేసే పక్కా ఇల్లు అందేలా క్షేత్ర స్థాయిలో పరిశీలించి జాబితా తయారు చేయాలని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ఎంపిపి చాంబర్లో హౌసింగ్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది తో పక్కా ఇళ్ల కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలందరికీ పక్కా ఇళు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యాచరణ చేపట్టిందని, నియోజకవర్గం లోని అర్హులైన అందరికీ పక్కా ఇల్లు మంజూరు చేయడానికి రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, వారి ఆశయాల సాధన కోసం అధికారులు సిబ్బంది ఇటువంటి ఫిర్యాదులకు తావు లేకుండా, అర్హత గల వారి అందరిని గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూ రైన పక్కా ఇళ్లకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు కాలేదని పలువురు తమ దృష్టికి తేవడంజరిగిందని వాటి ప్రగతి, బిల్లులు మంజూరు పై నివేదిక ఇవ్వాలన్నారు. అర్హత గల వారి జాబితా, గత పక్కా ఇళ్ల బిల్లుల బకాయిలు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిరుపేదలను గుర్తించడానికి క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని, అర్హత జాబితా, గత బకాయి బిల్లుల నమోదు చేపట్టామని హౌసింగ్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, హౌసింగ్ ఏఈ సుదర్శన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ మండల అనుబంధ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ చిలమత్తూరు మండల అనుబంధ కమిటీకి ఇటీవల నియమితులైన కొత్త అధ్యక్షుల కు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడిగా మురళీ, బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా అంజి, ఎస్.సి. సెల్ మండల అధ్యక్షుడిగా రామాంజనేయులు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి,టిఎన్ఎస్ఎఫ్ హరి, మండల మైనార్టీ అధ్యక్షుడు గౌస్ బాషా, బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పార్టీ నాయకులు పట్టు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనాధికారులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తివంతమైన కృషి చేస్తామని, ప్రజలకు చేరువ, పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. నాయకత్వం తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, కొత్తగా బాధ్యతలు స్వీక రించిన అధ్యక్షుడు కార్యాచరణలో చురుకుదనాన్ని ప్రదర్శించి పార్టీ పాదపద్మాలను గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రంగా రెడ్డి, కన్వీనర్ శ్రీనివాస్ ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కోడికొండ బాలాజీ, టీడీపీ యువ నాయకులు మల్లికార్జున, విజయ్ కుమార్, నందిసప్ప, ప్రవీణ్, బయపరెడ్డి, కలీముల్లా, ఆదిమూర్తి, మండలం లోని పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



చిలమత్తూరు, మేజర్ న్యూస్: భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుక్రవారం మండలంలోని కోడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పి. సాయిలీలా విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 250 మంది విద్యార్థులకు పెన్, పెన్సిల్, స్కెచ్ పెన్‌లు, ఎరేజర్ లు, బిస్కెట్లు అందజే యడం జరిగింది. విద్యార్థులు ఆనందంతో స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు సాయి లీలా సేవాభావం పాఠశాలకు ఆదర్శం. విద్యార్థుల పట్ల ఆమె చూపుతున్న ప్రేమాభిమానాలకు మా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నంజుండప్ప, ఉపాధ్యాయులు కళావతి, వాణి, ఆసిఫుల్లా ,ధన శేఖర్, పుష్పలత, షబ్బీర్ పాల్గొన్నారు.

## బూటకపు ఎన్ కౌంటర్ల పై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి

### - జిల్లా వామపక్ష పార్టీల నాయకుల డిమాండు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ పేరుతో.. మావోయిస్టులను.. బూటకపు ఎన్ కౌంటర్ల పై సమగ్ర న్యాయ విచారణ జరపాలని జిల్లా వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, రాజేష్ గౌడ్, సిపిఎం ఎంఎల్ జిల్లా కార్యదర్శి సి. నాగరాజ, ఎస్ యు సి ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు పాల రంగయ్య,వేమన లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన, దళితుల హక్కుల కోసం, అటవీ సంపద దోచుకోవడానికి ప్రయత్నిస్తున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా మావోయిస్టులు పోరాడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ చేపట్టిన నేపథ్యంలో మావోయిస్టులు ప్రభుత్వంతో శాంతి చర్చలకు.. సిద్ధమని ప్రకటించిన.. వేలాదిమంది బలగాల ద్వారా మావోయిస్టులను. చుట్టుముట్టి దారుణంగా హింసించి.. ఎన్కౌంటర్ చేయడం అన్యాయం అన్నారు మావోయిస్టులను ఎన్ కౌంటర్ చేయడంపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ చేయించాలని వారు డిమాండు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా హింసాత్మక విధానాలకు స్వస్థి పలకాలని వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పారిశుధ్యం, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కలిగి ఉండాలి

### ఎంపీడీవో శకుంతల



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత వలన కలిగే ఉపయోగాలు, ప్లాస్టిక్ వాడకం వలన సంభవించే దుష్పరిణామాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో శకుంతల తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని మలక వేముల క్రాస్ లో ప్లాస్టిక్ వినియోగం , వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, ఈ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శకుంతల మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన భావితరాలకు, పర్యావరణానికి కలిగే కీడును గుర్తించి ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. హెూటల్, ఈ దుకాణాలు, కిరాణా దుకాణాల వారు ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడాలని తెలిపారు. టీ దుకాణాలు, హెూటల్ వారు ప్లాస్టిక్ కపుల స్థానంలో గాజు, స్టీల్ గ్లాసులను వినియోగించాలని, దుకాణదారులు నిత్యావసర వస్తువులు పేపర్ కవర్లో అందించాలని సూచించారు. ఇళ్ల వద్ద, వీధులలో చెత్తా, చెదారం పారవేయక ఒక ప్రత్యేక ప్రదేశంలో వాటిని వేయాలని పారిశుధ్య సిబ్బంది వాటిని నిత్యం తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజల చేతికి ప్రభుత్వ సేవలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం రూపొందించిన మన మిత్ర యాప్ ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో పొందుపరచు కోవాలన్నారు. తద్వారా ప్రభుత్వ సేవలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటి నుంచి పొందే అవకాశం ఉంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలక వేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి మల్లికార్జున, మాదాసు గంగాద్రి, సూరి, నాగరాజు, గుప్తా సురేందర్ నాయుడు, పంచాయతీ సెక్రటరీ బాబ్జాన్, నవిత, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రొళ్ల, గుడిబండ కస్తూరిబా బాలికల పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ..








**రొళ్ల మేజర్ న్యూస్**: సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల,మరియు గుడిబండ మండల పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు శుక్రవారం రోజు ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ తమ సామాజిక సేవలో భాగంగా..ముత్తూట్ ఫైనాన్స్ ఆర్థిక సహాయంతో రెండు ఆర్వో ప్లాంట్లను ప్రారంభించి ఒక్కో ప్లాంట్,దాదాపు 1,70,000..తో మొత్తం మూడు లక్షల నలభై వేలు ఖర్చుపెట్టి,మడకశిర బ్రాంచ్,వారి ఆధ్వర్యంలో ఆర్వో,ప్లాంటును ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా..మడకశిర ,ముత్తూట్,మేనేజర్,దినేష్ బాబు,మరియు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు, ప్రముఖులు,మాట్లాడుతూ..ఈ ప్లాంట్ లను పాఠశాలలకు అందించడం ద్వారా పాఠశాలలోని విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశంతో ముత్తూట్ ఫైనాన్స్,సంస్థ రాబోవు రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్, ఫైనాన్స్ మేనేజర్,దినేష్ బాబు తో పాటు ప్రముఖులు ముఖ్య అతిథులు. సాహితీ గగన్ మహల్ ట్రస్ట్,పెనుగొండ ప్రతాపరెడ్డి,రిటైర్డ్ రిజర్వ్ బ్యాంక్ రీజనల్ డైరెక్టర్,ఎస్,ఎన్,ఎం, స్వామి,ముత్తూట్ ఫైనాన్స్, సిఎస్ఆర్, జోనల్ మేనేజర్,లక్ష్మీనారాయణ, క్లాస్టర్,మేనేజర్,షణ్ముఖ, రొళ్ల, ఎంఈఓ, శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపల్,ఎస్ఎంసి,చైర్మన్,మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీలో అనుబంధ కమిటీ సభ్యులు

**గుడిబండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ 17 అనుబంధ కమిటీలు విడుదల చేసిన మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో

- మడకశిర నియోజకవర్గ కల్చరల్ సెల్ ప్రధాన కార్యదర్శి:- కృష్ణమూర్తి చిగతుర్పి గుడిబండ
- మడకశిర నియోజకవర్గ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి:- రంగనాథ్, దీన్నేహోట్టి, గుడిబండ.
- మడకశిర నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి:- ప్రసన్న కుమార్ మొరుబగల్ గుడిబండ
- మడకశిర నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు: నజిర్ అహ్మద్ రాళ్లపల్లి, గుడిబండ.
- గుడిబండ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నావిస్‌కు ఘన స్వాగతం.

**- బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్.**



**మడకశిర, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలలో భాగంగా పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసిన మహారాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవిస్ ను భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ వారికీ ఘనంగా స్వాగతం పలికారు.

## హేమావతి శ్రీ ఎంజేరు సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవ ఆహ్వాన పత్రికను ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం డిసెంబర్ 4వ తేదీన హేమావతి శ్రీ ఎంజేరు సిద్దేశ్వర స్వామి 28 వ లక్ష దీపోత్సవం, పూలరథోత్సవం కార్యక్రమాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ కల్లు మర్రి నాగరాజు , హేమావతి గ్రామపంచాయతీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైడే పాటించండి .. దోమలను నివారించండి

**దోమల నివారణ కార్యక్రమంలో వైద్యాధికారి యశ్వంత్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, దోమల నివారణ కు చర్యలు తీసుకోవాలని అర్బన్ వైద్యాధికారి డా.యశ్వంత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ అన్నారు. పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీ, ఎంసీఏ లేఅవుట్ కాలనీల్లో శుక్రవారం దోమల నివారణ పై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద నిల్వఉంచిన నీటిలో పాత్రలను, డ్రమ్ములను పరిశీలించి లార్వా దోమల పెరుగుదలను చూపించారు. 7 నుండి 10 రోజుల్లో లార్వా పెరిగి దోమగా మారి డెంగ్యూ వ్యాధిని వ్యాప్తి చేస్తుందని తెలియజేశారు. కావున వారానికి ఒకరోజు నీరు నిల్వఉన్న పాత్రలను ఖాళీ చేసి ఆరబెట్టాలని, పాడైన టైర్లు, కొబ్బరి చిప్పలు, కుండీలు, ప్లాస్టిక్ డబ్బాల్లో ఉన్న నీటిని శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, సూర్యనారాయణ, రవిరాజు, శ్రీనివాసులు, హెల్త్ సెక్రెటరీలు సుజాత, ప్రమీళ, విజయలక్ష్మి, సునీత, ఆశా కార్యకర్తలు సుశీల, యశోద, విజయలక్ష్మి, జ్యోతి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## తాగుబోతులకు అడ్డాగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**నిత్యం తాగుబోతులు వీరంగం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తాగుబోతులకు అడ్డాగా మారింది. చీకటి పడితే చాలు తాగుబోతులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా అవార్డులలో వీరంగం సృష్టిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓ ప్రధాన వెల్లిన తాగుబోతు మహిళ రోగితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఏకంగా ఆమె బెడ్ మీద పడుకొని ఆమెను ఇబ్బందులకు గురి చేశాడు. దీంతో అక్కడ ఉన్న తోటి రోగులు అతనిని అక్కడి నుంచి పంపించగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలోకి చేరుకున్నాడు. మద్యం మత్తులో అందరిని బూతులు తిడుతూ వీరంగం సృష్టించాడు. పర్యవేక్షణ లేని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు మరింత దిగజారి పోతుందంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకుంటున్న వ్యవహారాలతో రోగులు చీదరించుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం కనీసం పర్యవేక్షణను మరిచిపోవడంతో ఇలాంటి పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా అధికారంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







## నేడు పుట్టపర్తికి రానున్న రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి

**- పటిష్టమైన భద్రత ఏర్పాట్లు..**

**- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటన ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలి..**

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన డీఐజీ డాక్టర్ షిమోషి ఎస్పీ సతీష్ కుమార్**

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాల నేపథ్యంలో శనివారం పుట్టపర్తికి విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు, పర్యటించనున్నారు. వీరి భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన, ట్రైనీ ఐపీఎస్ లతోపాటు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పిలు, సిఐ, ఎస్ఐలకు, అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోసి ఐపీఎస్ జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించి భద్రతపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ఆవరణంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు.

**అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ...** శనివారం ఉదయం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతితో పాటు , సీఎం , సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు హాజరవుతారన్నారనీ వారు పేర్కొన్నారు. అదేవిధంగా 23న ఉదయం హిల్ వ్యూ స్టేడియంలో జరిగే కార్యక్రమాలలో కూడా ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి పాల్గొంటారని వారు తెలిపారు.సత్యసాయి విమానాశ్రయంలో బందోబస్తు ఏర్పాట్లు, కాన్వాయ్ వెళ్లే రోడ్డు మార్గం, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు.

విమానాశ్రయం నుండి వెళ్లే రోడ్డు మార్గం కాన్వాయి, పుట్టపర్తిలోని సాయి కుల్వంత్ హాల్ వెళ్లే సమయంలో బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేసిన పాయింట్లలో జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరినీ డి ఎఫ్ ఎం డి ద్వారా తనిఖీలు చేసి లోపలికి పంపాలని సూచించారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. అందరూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని 23 సాయంత్రం వరకు కేటాయించిన విధులలో ఉంటూ వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని వారు సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ లు , అడిషనల్ ఎస్పీలు , డిఎస్పీలు,సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.





## 9 మందికి పదోన్నతులు

**అనంతపురం న్యూ సిటీ, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం పరిధిలో పనిచేస్తున్న తొమ్మిది మంది సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు మంజూరు చేశారు. జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పదోన్నతి పొందిన సిబ్బందికి స్థల నియామక ఉత్తర్వులను అందజేశారు. **పదోన్నతి పొందిన వారు:** సి.రవి ఎంపీపీ బ్రహ్మసముద్రం యల్.శ్రీనివాసులు జెడ్పీపీ అనంతపురం డి.పూర్ణ కళాధర్ ఎంపీపీ వజ్రకరూరు కె.టి.శ్రీధర్ శర్మ ఎంపీపీ కనగానపల్లి కె.భీమలింగ స్వామి ఎంపీపీ రొద్దం టి.అశోక్ కుమార్ రెడ్డి ఎంపీపీ నల్లచెరువు, యం.ఏకాంబరేశ్వరయ్య ఎంపీపీ గోరంట్ల యస్.అబ్దుల్ రహీమ్ ఎంపీపీ గుడిబండ పి.సురేష్ రెడ్డి ఎంపీపీ తాడిమర్రి ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు మండల స్థాయి పరిపాలనలో బాధ్యతతో వ్యవహరించి, శాఖ ప్రతిష్టను పెంచేలా ప్రజలకు సమర్థమైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.శివ శంకర్, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.వెంకట సుబ్బయ్య, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది మరియు పదోన్నతి పొందిన సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసరాలు అందజేత..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ నిర్మలమురళి ఆధ్వర్యంలో ఒక పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్ట్ సభ్యులు మా అన్నయ్య శ్రీనివాసులు వారి సతీమణి ధనలక్ష్మి వారి కుమారుడు వికాస్ పుట్టినరోజు సందర్భంగా 42 రకాల నిత్యవసర వస్తువులను అలాగే ఒక బియ్యం ప్యాకెట్టు అందించాము. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ నాయక్ నగర్ లోని గుడిసెల్లో జీవనం సాగిస్తున్న గంగమ్మ, గుర్రప్పకు ఇద్దరు పిల్లలు. వీరు కూలీ పని చేస్తే జీవనం సాగించేవారని. బాబుకు ఇటీవల కాలు విరిగి ఆపరేషన్ కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. వీరి ఆర్థిక పరిస్థితులను గమనించి ట్రస్ట్ ద్వారా ఇవాళ సహాయం అందించామన్నారు. 42 రకాల నిత్యవసర సరుకులతోపాటు ఒక బియ్యం ప్యాకెట్ అందించామన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేద కుటుంబాలకు సహాయం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి తదితరులు పాల్గొన్నారు.

